




# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక — ప్రశ్నించడం మన హక్కు



సంపుటి : 1 సంచిక : 312 పేజీలు :8 | సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) | ప్రచురణ : నరసరావుపేట | సోమవారం 13 జూలై 2026 | వెల : 1/-రూ ॥

VOLUME :1 ISSUE :312 PAGES :8 | EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) | PUBLISHED : NARASARAO PETA | MON 13 JULY 2026 | PRICE : 1/- RS

Simultaneously Published form Narasarao Peta,Bapatla,Ongole,Visakhapatnam,Kakinada,YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur


## విజయవాడలో ఏడు ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులు అగ్నికి ఆహుతి

- విజయవాడ ఆటోనగర్‌లో భారీ అగ్నిప్రమాదం
- అగ్నికి ఆహుతైన ఏడు ప్రైవేట్ బస్సులు
- మెకానిక్ షెడ్‌లో మొదలైన మంటలు
- ప్రాణనష్టం జరగకపోవడంతో ఊపిరి పీల్చుకున్న అధికారులు
- ఘటనపై కేసు నమోదు చేసి పోలీసుల దర్యాప్తు

పెన్ పవర్ డెస్క్:నగరంలోని ఆటోనగర్‌లో ఆదివారం మధ్యాహ్నం భారీ అగ్నిప్ర మాదం సంభవించింది. ఈ ఘటనలో ఏడు ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులు పూర్తిగా కాలి బూడిదయ్యాయి. మరమ్మతుల కోసం మెకానిక్ షెడ్‌లో నిలిపి ఉంచిన బస్సులకు మంటలు అంటుకో వడంతో ఈ ప్రమాదం జరిగింది.వివరాల్లోకి వెళితే, ఆటోనగర్ లోని ఓ మెకానిక్ షెడ్‌లో మరమ్మతుల కోసం ఒక బస్సును నిలిపారు. ఆ బస్సులో ఒక్కసారిగా

- మిగతా 2లో





## పవన్ కల్యాణ్ రెండో చేతికీ సమస్య ఉంది

- ముంబై వెళ్లి పవన్ కల్యాణ్‌ను పరామర్శించిన సీఎం చంద్రబాబు...
- భుజానికి శస్త్రచికిత్స చేయించుకున్న డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్
- ముంబయి ఆసుపత్రిలో పవన్‌ను పరామర్శించిన సీఎం చంద్రబాబు
- పవన్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న ముఖ్యమంత్రి
- మూడున్నర గంటల పాటు సాగిన సంక్లిష్టమైన శస్త్రచికిత్స
- సినిమా షూటింగుల్లో అయిన పాత గాయాలతో బాధపడుతున్న పవన్

పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నేడు ముంబై వెళ్లి ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌ను పరామర్శించారు. కుడి భుజానికి శస్త్రచికిత్స చేయించుకున్న పవన్ కల్యాణ్, ప్రస్తుతం ముంబయిలోని కోకిలాబెన్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. కొద్దిసేపటి క్రితం ఆసుపత్రికి చేరుకున్న చంద్రబాబు,

- మిగతా 2లో






## విశాఖకు జగన్.. షెడ్యూల్ ఖరారు

- విశాఖకు జగన్.. గల్లంతైన మత్స్యకారుల కుటుంబాలను పరామర్శించనున్న వైసీపీ అధినేత
- ఈ నెల 14న విశాఖకు వెళ్లనున్న జగన్
- బోటు ప్రమాదంలో గల్లంతైన మత్స్యకారుల కుటుంబాలకు పరామర్శ
- ప్రభుత్వ వైఫల్యంపై తీవ్రస్థాయిలో మండిపడ్డ వైసీపీ నేతలు
- సీఎం, డిప్యూటీ సీఎం మౌనంపై వైసీపీ విమర్శలు
- ప్రమాదం నుంచి బయటపడిన మత్స్యకారుడితోనూ జగన్ భేటీ

పెన్ పవర్ డెస్క్:వైసీపీ అధినేత జగన్ విశాఖప ట్నంలో పర్యటిం చనున్నారు. ఇటీవల సముద్రంలో జరిగిన పడవ ప్రమాదంలో గల్లంతైన ఆరుగురు మత్స్యకారుల కుటుంబాలను ఆయన పరామర్శించనున్నారు. ఈ నెల 14వ తేదీన

- మిగతా 2లో

## వియత్నాం పడవ ప్రమాదం.. సహాయక చర్యలపై సీఎం చంద్రబాబు ఆరా

పెన్ పవర్ డెస్క్: వియత్నాం పడవ ప్రమాద బాధితులకు అందుతున్న సహాయకచర్యలపై అధికారులతో ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్షించారు. వారిని స్వస్థలాలకు తీసుకు వచ్చేందుకు త్వరితగతిన ఏర్పాట్లు చేయాలని సీఎం ఆదేశించారు. ప్రమాదంలో గాయపడిన గెల్లె కిశోర్ ప్రస్తుతం వియత్నాం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్టు

- మిగతా 2లో





## ఇక సెలవు..

### అధికారిక లాంఛనాలతో ముగిసిన లెజెండరీ సింగర్ జానకి అంత్యక్రియలు

- మైసూరులో ప్రభుత్వ లాంఛనాలతో ఎస్. జానకి అంత్యక్రియలు
- హెచ్‌డీ కోటె తాలూకాలోని ఫామ్‌హౌస్‌లో ముగిసిన అంతిమ సంస్కారాలు
- మహారాజా కాలేజీ గ్రౌండ్స్‌లో పార్థివదేహానికి నివాళులర్పించిన ప్రముఖులు
- వేలాదిగా తరలివచ్చి కన్నీటి వీడ్కోలు పలికిన అభిమానులు

పెన్ పవర్ డెస్క్: సంగీత శిఖరం, లెజెండరీ ప్లే బ్యాక్ సింగర్ ఎస్. జానకి అంత్యక్రియలు అశ్రునయనాల నడుమ ముగిశాయి. ఆదివారం (జులై 12) సాయంత్రం మైసూరు సమీపంలోని కనియనహుండి దగ్గర కుటుంబ సభ్యుల సమక్షంలో ప్రభుత్వ అధికారిక లాంఛనాలతో జానకమ్మ అంతిమ సంస్కారాలు పూర్తి చేశారు. మనువరాలు అప్సర వైద్యుల జానకమ్మ

- మిగతా 2లో

## మరోసారి భగ్గుమన్న పశ్చిమాసియా అమెరికా, ఇరాన్ పరస్పర దాడులు

### ఇరాన్ ప్రతీకార చర్యలు... అమెరికా స్థావరాలపై భీకర దాడులు, హర్మూజ్ మూసివేత

- జోర్డాన్, ఖతార్, ఒమన్‌లోని యూఎస్ సైనిక స్థావరాలే లక్ష్యంగా ఇరాన్ దాడులు
- హర్మూజ్ జలసంధిని మూసివేస్తున్నట్లు ప్రకటన
- తమపై దాడులు పునరావృతమైతే తీవ్ర పరిణామాలుంటాయని హెచ్చరిక

- మిగతా 2లో



## ప్రశ్నించే గొంతులమీద తప్పుడు ప్రచారం చేస్తున్న వాళ్ళకి నా సమాధానం ఇదే

- విమర్శకులపై వీడియో పోస్ట్ చేసిన నటుడు ప్రకాశ్ రాజ్
- 'దిగజారండి' అంటూ వ్యంగ్యంగా స్పందించిన వైనం
- జనసైనికులు, కొన్ని ఛానళ్లను టార్గెట్ చేస్తూ వ్యాఖ్యలు
- అబద్ధాలు, కట్టుకథలు ప్రచారం చేస్తున్నారని ఆరోపణ
- ప్రశ్నించే గొంతును ఎవరూ ఆపలేరని స్పష్టం

- మిగతా 2లో



## షాబాద్ ఆరు హత్యల కేసు.. నిందితుడి కోసం 12 బృందాలతో గాలింపు

### నిందితుడి ఆచూకీ తెలిపితే రూ.2 లక్షల బహుమతి

పెన్ పవర్ డెస్క్:రంగారెడ్డి జిల్లా షాబాద్‌లో జరిగిన ఆరు హత్యల కేసులో ప్రధాన నిందితుడు రాజ్‌కుమార్ కోసం పోలీసులు గాలింపును ముమ్మరం చేశారు. గాలింపు బృందాల సంఖ్యను 10 నుంచి 12కు పెంచారు. నిందితుడి కదలికలను గుర్తించేందుకు అతడు ఉపయోగించిన సిమ్ కార్డులతో పాటు బస్‌స్టేషన్లు, రైల్వేస్టేషన్ల సీసీటీవీ ఫుటేజీలను అధికారులు నిశితంగా పరిశీలిస్తున్నారు. ఇతర రాష్ట్రాలకు పారిపోయి ఉండొచ్చనే కోణంలోనూ దర్యాప్తు చేస్తున్నారు. కర్ణాటక, ఇతర ప్రాంతాలకు వెళ్లే హైవేలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. 44వ నంబర్ జాతీయ రహదారి వెంబడి ఉన్న హోటళ్లు, దాబాలు, లాడ్జీల్లో విస్తృత తనిఖీలు నిర్వహిస్తున్నారు.

- మిగతా 2లో



## సీఎం రేవంత్‌పై వ్యాఖ్యలు.. గుంటూరులో వైసీపీ నేత నాగార్జున యాదవ్ అరెస్ట్

- వైసీపీ అధికార ప్రతినిధి నాగార్జున యాదవ్ అరెస్ట్
- గుంటూరులోని ఆయన నివాసంలో అదుపులోకి తీసుకున్న తెలంగాణ పోలీసులు
- సీఎం రేవంత్‌రెడ్డిపై టీవీ డిబేట్‌లో చేసిన వ్యాఖ్యలే కారణమని సమాచారం
- రేవంత్‌ను "జొమాటో డెలివరీ బాయ్" అంటూ తీవ్ర విమర్శలు
- ముందస్తు నోటీసులు లేకుండా అరెస్ట్ చేశారని కుటుంబ సభ్యుల ఆరోపణ



- మిగతా 2లో

## ఎడిటర్ వ్యూ

# మళ్లీ దాడులు

హోర్ముజ్ జలసంధిలో కంటైనర్ నౌకపై ఇరాన్ దాడి చేసిన ఘటనతో ఉద్రిక్తత మరోసారి తీవ్రరూపం దాల్చింది. ఆ దాడిలో నౌకకు మంటలు అంటుకోవడంతో సిబ్బంది దాన్ని వదిలి బయటకు రావాల్సి వచ్చింది. దీనికి ప్రతిగా ఆదివారం తెల్లవారుజామున అమెరికా ఇరాన్‌పై భారీ వైమానిక దాడులు చేసింది. అనంతరం ఇరాన్ బహ్రెయిన్, కువైట్, ఖతర్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌ను లక్ష్యంగా చేసుకుని క్షిపణులు, డ్రోన్లతో దాడులు చేసినట్లు సమాచారం.

**140 లక్ష్యాలపై అమెరికా దాడులు...**

ఫిబ్రవరి 28న మొదలైన యుద్ధానికి శాశ్వత ముగింపు దిశగా అమెరికా–ఇరాన్ మధ్య జరిగే చర్చల్లో హోర్ముజ్ జలసంధి ప్రధాన వివాదాంశంగా మారింది. యుద్ధానికి ముందు ప్రపంచంలో వ్యాపారానికి వచ్చే చమురు, సహజవాయువులో దాదాపు ఐదో వంతు ఈ జలసంధి గుండా రవాణా అయ్యేది. యుద్ధ సమయంలో ఈ మార్గంపై ఇరాన్ ఆధిపత్యం వల్ల ప్రపంచ ఇంధన సంక్షోభం తలెత్తింది. అయితే బ్యారెల్‌కు 120 డాలర్ల వరకు చేరిన చమురు ధరలు ఇప్పుడు గణనీయంగా తగ్గాయి.అమెరికా సెంట్రల్ కమాండ్ వెల్లడించిన వివరాల ప్రకారం ఈ దాడుల్లో సుమారు 140 లక్ష్యాలను ఛేదించారు. గత రెండు విడతల దాడులతో పోలిస్తే ఇది మరింత విస్తృతంగా సాగింది. క్షిపణి, డ్రోన్ ప్రయోగ కేంద్రాలు, మందుగుండు సామగ్రి నిల్వలు, సమాచార వ్యవస్థలు, ఇతర సైనిక స్థావరాలను లక్ష్యంగా చేసుకుని దాడులు నిర్వహించారు.

**హోర్ముజ్ జలసంధిలో...**

హోర్ముజ్ జలసంధిలో ప్రయాణించే వాణిజ్య నౌకలు, పౌర నౌకలపై ఇరాన్ దాడి చేసే సామర్థ్యాన్ని ఈ చర్యలు దెబ్బతీస్తాయని అమెరికా సెంట్రల్ కమాండ్ పేర్కొంది.ఇరాన్ యుద్ధంపై తాత్కాలిక ఒప్పందం ముగిసిందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల వ్యాఖ్యానించిన కొద్ది రోజులకే ఈ తాజా పరిణామాలు చోటుచేసుకున్నాయి.అమెరికా రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్ సామాజిక మాధ్యమం ద్వారా స్పందిస్తూ, "ఇరాన్ తప్పు నిర్ణయం తీసుకుంది. ఇప్పుడు దాని మూల్యం చెల్లించుకోవాల్సిందే" అని వ్యాఖ్యానించారు.దీనికి ఇరాన్ పార్లమెంట్ స్పీకర్, ప్రధాన చర్చల ప్రతినిధి మొహమ్మద్ బాఘెర్ ఖలీబఫ్ స్పందించారు."ఏకపక్ష ఒప్పందాల కాలం ముగిసింది. మాట నిలబెట్టుకోండి, లేకపోతే మూల్యం చెల్లించండి అని ముందే చెప్పాం. ఇప్పుడు వాస్తవం మీ ముందుకొచ్చింది" అని ఆయన ఎక్స్‌లో రాశారు.

**గల్ఫ్ దేశాల్లో అప్రమత్తత...**

యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ క్షిపణి, డ్రోన్ దాడులపై ప్రజలను అప్రమత్తం చేసింది. అదే సమయంలో సమీపంలోని ఖతర్‌లో పేలుళ్ల శబ్దాలు వినిపించాయి. కొద్దిసేపటికే అక్కడ క్షిపణి హెచ్చరికలు జారీ అయ్యాయి. ఇరాన్ ప్రయోగించిన క్షిపణులను అడ్డుకున్నామని ఖతర్ సైన్యం వెల్లడించింది. అమెరికా నౌకాదళం ఐదో దళం స్థావరం ఉన్న బహ్రెయిన్‌లో కూడా క్షిపణి హెచ్చరికలు వినిపించాయి. తమ గగనతలంలోకి వచ్చిన క్షిపణులను అడ్డుకుంటున్నామని కువైట్ సైన్యం తెలిపింది. యూఏఈలో ఏ ప్రాంతాలను లక్ష్యంగా చేసుకున్నారన్నది వెంటనే స్పష్టత రాలేదు. తాజా దాడుల వరకు ఇరాన్ ఎమిరేట్స్‌ను లక్ష్యంగా చేసుకోలేదు. గత మేలో దేశంలోని ఏకైక అణు విద్యుత్ కేంద్రం సమీపంలో డ్రోన్ దాడితో అగ్నిప్రమాదం సంభవించింది.ఇరాన్ ఇతర ప్రాంతాలపై కూడా దాడులు జరిగాయని ప్రకటించినా వాటిపై స్వతంత్ర నిర్ధారణ రాలేదు.

**హోర్ముజ్ జలసంధిలో నౌకపై దాడి...**

హోర్ముజ్ జలసంధిలో సైప్రస్ జెండాతో ప్రయాణిస్తున్న కంటైనర్ నౌకపై ఇరాన్ దాడి చేసింది. ఇంజిన్ గదికి తీవ్ర నష్టం వాటిల్లిందని, ఓ పౌర సిబ్బంది ఆచూకీ తెలియడం లేదని అమెరికా సెంట్రల్ కమాండ్ తెలిపింది.బ్రిటిష్ సైన్యం పర్యవేక్షిస్తున్న యునైటెడ్ కింగ్‌డమ్ మెరిటైమ్ ట్రేడ్ ఆపరేషన్స్ కేంద్రం తెలిపిన వివరాల ప్రకారం ఆ నౌక ఒమాన్ తీరానికి ఆనుకుని ప్రయాణిస్తోంది. ఇరాన్ ప్రాదేశిక జలాల్లోకి వెళ్లకుండా నౌకలు ఈ మార్గాన్నే ఎక్కువగా ఉపయోగిస్తున్నాయి. మంటలు చెలరేగడంతో సిబ్బంది నౌకను వదిలి బయటకు వచ్చారని తెలిపింది.తమ హెచ్చరికలను పట్టించుకోకుండా అనుమతించిన మార్గంలో ప్రయాణించని పలువురు నౌకలను నిలిపివేశామని ఇరాన్ రివల్యూషనరీ గార్డ్ ప్రకటించింది. అందులో ఒక నౌకను హెచ్చరిక కాల్పులతో ఆపినట్లు పేర్కొంది.తదుపరి ఆదేశాలు వచ్చే వరకు హోర్ముజ్ జలసంధి మూసివేస్తామని ఇరాన్ ప్రకటించింది. మరోసారి దాడులు ఎదురైతే ప్రాంతంలోని శత్రు స్థావరాలను కూడా లక్ష్యంగా చేసుకుంటామని హెచ్చరించింది.ఇరాన్ ప్రభుత్వ మీడియా కథనాల ప్రకారం బుషెహర్, హోర్మోజ్‌గాన్, ఖుజెస్తాన్, సిస్తాన్–బలూచిస్తాన్ రాష్ట్రాల్లో అమెరికా దాడులు జరిగాయి. నష్టం, మృతుల వివరాలను వెంటనే వెల్లడించలేదు.

**చర్చల తర్వాతే తాజా ఘర్షణలు...**

హోర్ముజ్ జలసంధి అంశంపై ఇరాన్, ఒమాన్ విదేశాంగ మంత్రులు శనివారం సమావేశమయ్యారు. జలసంధిలో నౌకలపై ఇరాన్ దాడులు, వాటికి అమెరికా ప్రతీకార చర్యల తర్వాత తాత్కాలిక ఒప్పందానికి ఎదురుదెబ్బ తగిలిన నేపథ్యంలో ఈ సమావేశం జరిగింది.ఈ జలసంధి ఇరాన్, ఒమాన్ ప్రాదేశిక జలాల్లో ఉన్నప్పటికీ చాలా కాలంగా అంతర్జాతీయ జలమార్గంగా గుర్తింపు పొందింది.హోర్ముజ్ జలసంధి అంశంపై సాంకేతిక, రాజకీయ స్థాయిల్లో చర్చలు కొనసాగించాలని ఇరాన్‌తో అంగీకరించినట్లు ఒమాన్ తెలిపింది. అయితే ఈ జలసంధి అందరికీ అందుబాటులో ఉంటుందన్న విషయంపై ఇరాన్ ఎలాంటి ప్రకటన చేయలేదు. అమెరికా మాత్రం అదే కోరుతోంది.

**ప్రతీకారం తప్పదన్న కొత్త సుప్రీం నేత...**

యుద్ధం మొదలైనప్పటి నుంచి బహిరంగంగా కనిపించని ఇరాన్ కొత్త సుప్రీం నేత అయతొల్లా మొజ్తబా ఖమేనీ తన తొలి ప్రకటన విడుదల చేశారు. ఫిబ్రవరి 28న జరిగిన తొలి దాడుల్లో తన తండ్రి అయతొల్లా అలీ ఖమేనీ మరణానికి ప్రతీకారం తప్పదని పేర్కొన్నారు."ప్రతీకారం తీర్చుకోవడం మా దేశ సంకల్పం. అది తప్పకుండా అమలు చేస్తాం" అని ప్రభుత్వ టెలివిజన్ ప్రసారం చేసిన ప్రకటనలో తెలిపారు.

**ఇరాన్‌లో నిర్ణయాలు ఎవరి చేతిలో?**

తాజా దాడులకు ముందే యుద్ధ విరమణను దెబ్బతీయాలనే ఉద్దేశంతో ఇరాన్‌లోని కఠినవాద వర్గం స్వతంత్రంగా వ్యవహరిస్తోందని అమెరికా అధికారులు పేర్లు వెల్లడించకుండా శుక్రవారం తెలిపారు.అయితే కొత్త సుప్రీం నేత నాయకత్వంలో దేశం ఏకతాటిపై ఉందని ఇరాన్ స్పష్టం చేసింది.గురువారం అమెరికా దాడులు ముగిసిన తర్వాత కూడా ఇరాన్‌పై మరికొన్ని దాడులు జరిగాయి. వాటి వెనుక ఎవరున్నారన్నది స్పష్టత రాలేదు.ఆ దాడుల బాధ్యతను ఇజ్రాయెల్ ప్రకటించలేదు. ఇరాన్ మళ్లీ తమపై దాడులు చేయకుండా అడ్డుకునేందుకు గల్ఫ్ అరబ్ దేశాలే ఈ చర్యలకు పాల్పడి ఉండవచ్చని విశ్లేషకులు భావిస్తున్నారు. గురువారం అమెరికా దాడులకు ప్రతిగా ఇరాన్ బహ్రెయిన్, జోర్డాన్, కువైట్, ఖతర్‌లపై దాడులు చేసింది.

# పశ్చిమ బెంగాల్‌కు ఉజ్వల భవిష్యత్తు.. సీఎం చంద్రబాబు నాయుడు ధీమా!

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సమర్థవంతమైన నాయకత్వంలో భారతదేశం అంతర్జాతీయంగా అపారమైన గౌరవాన్ని సంపాదించుకుందని ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు కొనియాడారు. ముంబై పర్యటనలో ఉన్న ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలు ఆర్థిక మందగమనాన్ని, సవాళ్లను ఎదుర్కొంటున్నప్పటికీ, భారతదేశం మాత్రం అత్యంత వేగంగా వృద్ధి చెందుతోందని స్పష్టం చేశారు. ప్రధాని మోడీ నాయకత్వం వల్లే ఇది సాధ్యమవుతోందని హర్షం వ్యక్తం చేసిన ఆయన.. 2047 నాటికి భారతదేశం ఖచ్చితంగా పూర్తి స్థాయిలో 'అభివృద్ధి చెందిన దేశం' (ఐవజవశ్రీశీజూవస చీఛీఅశీఅ) గా అవతరిస్తుందనే పూర్తి నమ్మకం తనకు ఉందని ధీమా వ్యక్తం చేశారు.ఇదే సమయంలో పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో అమలు కాబోతున్న యూనిఫాం సివిల్ కోడ్ (ఖజజ) పరిణామాలపై చంద్రబాబు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. గత కొన్ని దశాబ్దాలుగా మూసుకుపోయిన పశ్చిమ బెంగాల్ అభివృద్ధి తలుపులు ఇప్పుడు తెరుచుకున్నాయని (ఖఅశ్రీశీఎవం) ఆయన వ్యాఖ్యానించారు. "గతంలో 'బెంగాల్ ఈ రోజు ఆలోచించేది.. దేశం రేపు ఆలోచిస్తుంది' అనే ఒక సామెత ఉండేదని, కానీ ఈ మధ్య కాలంలో బెంగాల్ ఆలోచించడం మానేసిందని.. అయితే ఇప్పుడు మళ్లీ ఆలోచించడం మొదలుపెట్టిందని" పేర్కొన్నారు. పశ్చిమ బెంగాల్‌లో అపారమైన మానవ వనరులు, అవకాశాలు ఉన్నాయని.. రాబోయే రోజుల్లో ఆ రాష్ట్ర భవిష్యత్తు అత్యంత ఉజ్వలంగా, ప్రకాశవంతంగా మారబోతోందని చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు.

# ప్రశ్నించే గొంతులమీద తప్పుడు ప్రచారం చేస్తున్న వాళ్ళకి నా సమాధానం ఇదే

ప్రముఖ నటుడు ప్రకాశ్ రాజ్ తనపై సోషల్ మీడియాలో వస్తున్న విమర్శలపై తీవ్రస్థాయిలో, వ్యంగ్యంగా స్పందించారు. 'దిగజారండి' అంటూ విమర్శకులను ఉద్దేశించి ఓ వీడియో పోస్ట్ చేశారు. తాను మౌనంగా లేనని, అన్నీ గమనిస్తున్నానని చెబుతూ 'ఎక్స్' వేదికగా ట్వీట్ చేశారు."నేను మౌనంగా లేను. అన్నీ చూస్తున్నా. ఎమ్మెల్యేలు, ఎంపీలు, వాళ్ల పలుకుబడితో జనసైనికులు, కొందరికి అమ్ముడుపోయిన చానళ్లు, యూట్యూబర్లు... సోషల్ మీడియాలో మీ అబద్ధాలు, మీరు అల్లుతున్న కట్టుకథలు, మీ బూతులు అన్నీ వింటున్నా. మీ అందరికీ నా సమాధానం ఒక్కటే.. దిగజారండి... దిగజారండి... దిగజారుతూనే ఉండండి. ఇది మీ దిగజారుడుతనానికి ఆరంభం మాత్రమే. మొత్తం ప్రపంచం మీ దిగజారుడుతనాన్ని చూస్తోంది. అయితే, దిగజారడం అనే సామర్థ్యంపై మీకున్న నమ్మకాన్ని మాత్రం దిగజారనివ్వకండి. కాస్త గట్టిగా దిగజారండి...

అరుస్తూ దిగజారండి... నాలుగు వైపుల నుంచి దిగజారండి... సిగ్గులేకుండా దిగజారండి. దిగజారడంలో మీకు మీరే సాటి అనే గర్వంతో దిగజారండి. ఎంత చేసినా ప్రశ్నించే గొంతుకలను మాత్రం ఆపలేరు. మీ పని మీరు కానివ్వండి... దిగజారుతూనే ఉండండి.. జస్ట్ ఆస్కింగ్.." అంటూ తన వీడియోను ముగించారు. ప్రకాశ్ రాజ్ చేసిన ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి.

# మరోసారి భగ్గుమన్న పశ్చిమాసియా అమెరికా, ఇరాన్ పరస్పర దాడులు

మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతలు మరోసారి భగ్గుమన్నాయి. తమ దేశ దక్షిణ ప్రాంతాలపై అమెరికా సైన్యం దాడులకు పాల్పడిందని ఆరోపిస్తూ ఇరాన్ తీవ్రంగా స్పందించింది. దీనికి ప్రతీకారంగా జోర్డాన్, ఖతార్, ఒమన్ దేశాల్లోని అమెరికా సైనిక స్థావరాలపై ఆదివారం దాడులు చేసినట్టు ఇరాన్ ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (ఐఆర్జీసీ) ప్రకటించింది. అంతటితో ఆగకుండా హర్మ్యూజ్ జలసంధిని తదుపరి ఆదేశాలు జారీ చేసే వరకు మూసివేస్తున్నట్లు స్పష్టం చేసింది.తమ అధికారిక మీడియా సంస్థ సెపాహ్ న్యూస్ ద్వారా ఐఆర్జీసీ ఈ వివరాలు వెల్లడించింది. తమ దక్షిణ తీరప్రాంతాల్లోని పలు సైనిక స్థావరాలు, కమ్యూనికేషన్ టవర్లపై యూఎస్ వైమానిక దాడులు చేసిందని పేర్కొంది. దీనికి ప్రతీకారంగా మూడు దశల్లో దాడులు చేశామని తెలిపింది. మొదటి దశలో జోర్డాన్‌లోని ప్రిన్స్ హసన్ ఎయిర్‌బేస్‌ను లక్ష్యంగా చేసుకుని, అక్కడి కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను, ఎంక్యూ–9 రీపర్ డ్రోన్ల హ్యాంగర్‌ను ధ్వంసం చేశామని వివరించింది.

రెండో దశలో ఖతార్‌లోని అల్ ఉదెయిద్ ఎయిర్‌బేస్‌పై దాడి చేసి, కమాండ్ సెంటర్‌తో పాటు ఫైటర్ ఎయిర్‌క్రాఫ్ట్ నిర్వహణ కేంద్రాలను ధ్వంసం చేశామని పేర్కొంది. మూడో దశలో ఒమన్‌లోని దుక్మ్ పోర్టులో ఉన్న అమెరికా లాజిస్టికల్ కేంద్రాలపై భారీ దాడి చేశామని తెలిపింది. ఇరాన్ సైన్యం కూడా కువైట్, బహ్రెయిన్‌లలోని అమెరికా స్థావరాలపై కమికాజే డ్రోన్లతో దాడులు చేసిందని, రాడార్ సైట్లు, ఆయుధ డిపోలను ధ్వంసం చేసిందని వెల్లడించింది. అమెరికా మళ్లీ దాడులకు పాల్పడితే మరింత తీవ్రమైన ప్రతిచర్యలు ఉంటాయని ఐఆర్జీసీ హెచ్చరించింది. అమెరికా జోక్యం ఆగే వరకు హర్మ్యూజ్ జలసంధి మీదుగా ఏ నౌకనూ అనుమతించబోమని స్పష్టం చేసింది.

# సీఎం రేవంత్‌పై వ్యాఖ్యలు.. గుంటూరులో వైసీపీ నేత నాగార్జున యాదవ్ అరెస్ట్

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేశారన్న ఆరోపణల నేపథ్యంలో వైసీపీ అధికార ప్రతినిధి నాగార్జున యాదవ్‌ను తెలంగాణ పోలీసులు అరెస్ట్ చేశారు.

ఆదివారం నాడు ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరులో ఉన్న ఆయన నివాసానికి వెళ్లిన పోలీసులు, ఆయన్ను అదుపులోకి తీసుకున్నారు.వివరాల్లోకి వెళితే, సీఎం రేవంత్ రెడ్డిని ఉద్దేశించి నాగార్జున యాదవ్ చేసిన కొన్ని వ్యాఖ్యలపై కేసు నమోదైంది. ఈ కేసుకు సంబంధించి దర్యాప్తు చేస్తున్న తెలంగాణ పోలీసులు ఆదివారం గుంటూరుకు చేరుకున్నారు. నాగార్జున యాదవ్‌ను అరెస్ట్ చేస్తున్నట్లు ఆయన కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు.అనంతరం, తమ వివరాలను, అరెస్ట్ సమాచారాన్ని స్థానిక నల్లపాడు పోలీస్ స్టేషన్‌కు తెలియజేస్తామని చెప్పి ఆయన్ను తమతో తీసుకెళ్లారు. ఒక రాష్ట్రానికి చెందిన రాజకీయ నేతను, మరో రాష్ట్ర పోలీసులు వచ్చి అరెస్ట్ చేయడం చర్చనీయాంశంగా మారింది..

ఇటీవల ఒక టీవీ ఛానల్ చర్చా కార్యక్రమంలో నాగార్జున యాదవ్, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై తీవ్ర విమర్శలు చేశారు. రేవంత్ రెడ్డిని 'జొమాటో డెలివరీ బాయ్' అని సంబోధిస్తూ, ఆయన జీవోలను కూడా సరిగా చదవరని ఆరోపించారు.

ఎమ్మెల్యేగా కూడా రేవంత్ సమర్థంగా పనిచేయలేదని వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యల కారణంగానే ఆయనపై కేసు నమోదై, అరెస్ట్ జరిగినట్టు తెలుస్తోంది. ఈ విషయాన్ని తెలంగాణ కాంగ్రెస్ కూడా నిర్ధారించింది.

# పవన్ కల్యాణ్ రెండో చేతికీ సమస్య ఉంది

- మొదటి పేజీ తరువాయి

పవన్ కల్యాణ్‌తో మాట్లాడి ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ పర్యటనలో మంత్రులు అనగాని సత్యప్రసాద్, నాదెండ్ల మనోహర్, నారాయణ కూడా పాల్గొన్నారు.

పవన్ కల్యాణ్ చాలాకాలంగా భుజం నొప్పితో ఇబ్బంది పడుతున్నారు. సినిమా షూటింగుల సమయంలో అయిన పాత గాయాలు ఇప్పుడు తీవ్రం కావడంతో ఆయన ఈ నిర్ణయం తీసుకున్నారు. ఇటీవలి ఎన్నికల ప్రచార సమయంలో కూడా తీవ్రమైన నొప్పిని భరిస్తూనే ఆయన కూటమి తరఫున ప్రచారం నిర్వహించారు.ముంబయిలోని కోకిలాబెన్ ఆసుపత్రిలో వైద్యుల బృందం పవన్ కల్యాణ్‌కు సుమారు మూడున్నర గంటల పాటు శస్త్రచికిత్సను విజయవంతంగా పూర్తి చేసింది. ఇటీవలే సైనస్ సమస్యకు కూడా ఆయన ఆపరేషన్ చేయించుకున్న విషయం తెలిసిందే. తాజాగా భుజం శస్త్రచికిత్స అనంతరం పవన్ కల్యాణ్ కోలుకుంటున్నారు.

# వియత్నాం పడవ ప్రమాదం.. సహాయక చర్యలపై సీఎం చంద్రబాబు ఆరా

- మొదటి పేజీ తరువాయి

అధికారులు తెలిపారు. ఆయన ఆరోగ్యం క్రమంగా కుదుటపడుతోందని వివరించారు. మరోవైపు మృతదేహాలను స్వస్థలాలకు తరలించేందుకు వియత్నాంలోని భారత రాయబార కార్యాలయం ఒక ఏజెన్సీని నియమించినట్టు అధికారులు వెల్లడించారు. భౌతికకాయాల అప్పగింత, తరలింపు ప్రక్రియ ఇప్పటికే ప్రారంభమైనట్లు తెలిపారు. ప్రమాదం నుంచి సురక్షితంగా బయటపడిన పర్యాటకులను ఇవాళ విమానాల ద్వారా తమ స్వస్థలాలకు తరలించేలా ఏర్పాట్లు చేసినట్టు వివరించారు. బాధిత వ్యక్తులు సురక్షితంగా స్వదేశానికి తిరిగి వచ్చే వరకు,

మృతుల భౌతిక కాయాల తరలింపు ప్రక్రియ పూర్తిగా ముగిసే వరకు అవసరమైన సహాయ సహకారాలను అందించాలని ఏపీ భవన్ అధికారులను సీఎం ఆదేశించారు. ఈ తరలింపు ప్రక్రియపై అక్కడి భారత ఎంబసీతో సమన్వయం చేసుకోవాలని చంద్రబాబు సూచించారు.

# విజయవాడలో ఏడు ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులు అగ్నికి ఆహుతి

- మొదటి పేజీ తరువాయి

మంటలు చెలరేగాయి. చూస్తుండగానే పక్కన పార్క్ చేసి ఉన్న మిగతా ఆరు బస్సులకు కూడా మంటలు వేగంగా వ్యాపించాయి. పెద్ద ఎత్తున అగ్నికీలలు ఎగిసిపడటాన్ని గమనించిన స్థానికులు వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు.సమాచారం అందుకున్న వెంటనే మూడు ఫైర్ ఇంజన్లు ఘటనా స్థలానికి చేరుకున్నాయి. అగ్నిమాపక సిబ్బంది తీవ్రంగా శ్రమించి మంటలను అదుపులోకి తెచ్చారు. ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణనష్టం లేదా గాయాలు జరగకపోవడంతో అధికారులు, స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. అయితే, ఏడు బస్సులు పూర్తిగా దగ్ధమవడంతో భారీ ఆస్తి నష్టం వాటిల్లింది.ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు. అగ్నిప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. షార్ట్ సర్క్యూట్ కారణంగా ప్రమాదం జరిగిందా లేక మరేదైనా కారణం ఉందా అనే కోణంలో విచారణ జరుపుతున్నారు.

## విశాఖకు జగన్.. షెడ్యూల్ ఖరారు

- మొదటి పేజీ తరువాయి

జగన్ పర్యటన ఖరారైంది.ఈ పర్యటన వివరాలను వైసీపీ విశాఖ జిల్లా అధ్యక్షుడు కేకే రాజు ఆదివారం వెల్లడించారు. జూలై 14న ఉదయం 10:30 గంటలకు జగన్ విశాఖపట్నం విమానాశ్రయానికి చేరుకుంటారని, అక్కడి నుంచి నేరుగా దక్షిణ నియోజకవర్గంలోని జబ్బరుపేటకు వెళ్లి గల్లంతైన మత్స్యకారుల కుటుంబాలను ఓదార్చుతారని తెలిపారు. ప్రమాదం నుంచి ప్రాణాలతో బయటపడిన కరి చిన్నాతో పాటు అతని కుటుంబ సభ్యులతోనూ జగన్ మాట్లాడతారని చెప్పారు.ఈ సందర్భంగా కేకే రాజు రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. తీరానికి కేవలం 8 నాటికల్ మైళ్ల దూరంలో ప్రమాదం జరిగినా, సహాయక బృందాలు ఘటనా స్థలానికి చేరడానికి 20 గంటల సమయం పట్టిందని ఆరోపించారు. కోస్ట్ గార్డ్, నేవీ, మెరైన్ పోలీసు, మత్స్య, రెవెన్యూ శాఖల మధ్య సమన్వయ లోపం కారణంగానే ఆరుగురు మత్స్యకారులు గల్లంతయ్యారని అన్నారు.గల్లంతైన వారి ఆచూకీ లభించకముందే రెస్క్యూ ఆపరేషన్‌ను నిలిపివేయడాన్ని ఆయన తప్పుబట్టారు. జిల్లాకు చెందిన హోం మంత్రి అనిత బాధితులను పరామర్శించకపోవడం దారుణమన్నారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రులు లోకేశ్, అచ్చెన్నాయుడు ఈ విషాదంపై మౌనంగా ఉన్నారంటూ విమర్శించారు.

జూలై 4న గంగవరం తీరానికి 10 నాటికల్ మైళ్ల దూరంలో ఏడుగురు మత్స్యకారులతో వెళ్లిన మర పడవ బోల్తా పడిన విషయం తెలిసిందే. వీరిలో ఒకరు ప్రాణాలతో బయటపడగా, ఆరుగురి ఆచూకీ లభించలేదు. నాలుగు రోజుల పాటు నేవీ, కోస్ట్ గార్డ్ గాలింపు చర్యలు చేపట్టినా ఫలితం లేకపోవడంతో ఆపరేషన్‌ను నిలిపివేశారు. రాష్ట్ర ప్రభుత్వం గల్లంతైన వారి కుటుంబాలకు రూ. 10 లక్షల చొప్పున పరిహారం ప్రకటించింది.

## ఇక సెలవు..

- మొదటి పేజీ తరువాయి

చితికి నిప్పంటించారు. తన మధురమైన స్వరంతో భారత సినీ సంగీత ప్రపంచాన్ని దశాబ్దాల పాటు ఓలలాడించిన గానకోకిలను కడసారి చూసేందుకు అభిమానులు పెద్ద ఎత్తున తరలి వచ్చి కన్నీటి వీడ్కోలు పలికారు. భౌతికంగా జానకమ్మ మన నుంచి దూరమైనా.. పాటల రూపంలో ఆమె మనతో ఉంటారని స్మరించుకున్నారు. అంతకముందు జానకమ్మ భౌతికకాయాన్ని అభిమానుల సందర్శనార్థం మైసూరులోని మహారాజా కాలేజీ గ్రౌండ్?లో ఉంచగా సినీ, రాజకీయ ప్రముఖులు, అభిమానులు హాజరై నివాళులర్పించారు.

**గాన కోకిల కన్నుమూత:**

సినీ సంగీత పరిశ్రమలో తీవ్ర విషాదం నెలకొంది. లెజెండరీ సింగర్, గానకోకిల ఎస్. జానకి గొంతు మూగబోయింది. గతకొంత కాలంగా వయోభారం, తీవ్ర అనారోగ్య సమస్యలతో బాధ పడుతోన్న ఆమె మైసూర్?లోని ఓ ప్రముఖ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం (జులై 11) కన్నుమూశారు.జానకి మనువరాలు అప్సర వైద్యుల ఇన్స్టాగ్రామ్ వేదికగా ఈ విషయాన్ని ధృవీకరించారు. దీంతో భారతీయ సంగీత ప్రపంచంలో ఒక శకం ముగిసింది. తన అద్భుతమైన స్వరంతో కోట్లాది మంది అభిమానులను సంపాదించుకున్న గాన కోకిల జానకి మరణంపై పలువురు సినీ, క్రీడా, రాజకీయ ప్రముఖులు సంతాపం తెలుపుతున్నారు.

ఎస్. జానకి బ్యాగ్రౌండ్:తన మధురమైన గాత్రంతో ఆరు దశాబ్దాల పాటు కోట్ల మంది శ్రోతలను మైమరపించిన గానకోకిల, దక్షిణ భారత నైటింగేల్ ఎస్. జానకి 1938, ఏప్రిల్ 23న ఆంధ్రప్రదేశ్లోని గుంటూరు జిల్లా పల్లపట్లలో జన్మించారు. ఏ విధమైన శాస్త్రీయ సంగీతం నేర్చుకోకుండానే తన అద్భుత స్వరంతో ఆరు దశాబ్ధాల పాటు సంగీత పరిశ్రమను ఏలారు. 1957లో తమిళ చిత్రం ద్వారా తన ప్రస్థానాన్ని ప్రారంభించిన ఆమె.. తెలుగు, కన్నడ, తమిళం, మలయాళం, హిందీతో పాటు దాదాపు 17 భాషల్లో 48 వేలకు పైగా పాటలు పాడి సరికొత్త రికార్డు సృష్టించారు.

తన అద్భుతమైన స్వరంతో 4 జాతీయ అవార్డులు, 32 వేర్వేరు రాష్ట్ర ప్రభుత్వాల అవార్డులు సాధించారు. చిన్న పిల్లల గొంతు నుంచి పండు ముసలి వారి వరకు.. ఎలాంటి పాత్రకైనా తన గొంతుతో ప్రాణం పోయడం ఆమె స్పెషాలిటీ. జానకి భౌతికంగా మన మధ్య లేకపోయినా... ఆమె పాడిన వేలాది పాటలు, ఆ మధుర స్వరం సంగీత ప్రియుల గుండెల్లో ఎప్పటికీ సజీవంగానే ఉంటాయి.

## షాబాద్ ఆరు హత్యల కేసు.. నిందితుడి కోసం 12 బృందాలతో గాలింపు

- మొదటి పేజీ తరువాయి

తనపై పోక్సో కేసు పెట్టారనే కక్షతో తొలుత బాలిక తల్లి, నానమ్మలను రాజ్‌కుమార్ కత్తిపోట్లతో కడతేర్చాడు. తర్వాత నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లి బాలికను గొంతుకోసి చంపేశాడు. అనంతరం ఇంటికెళ్లి భార్య, నిద్రిస్తున్న కన్న బిడ్డల గొంతుకోసి కర్కశంగా హతమార్చాడు. మొత్తం అరగంట వ్యవధిలో మూడు ప్రాంతాల్లో ముగ్గురు మహిళలు, ఓ బాలిక, ఇద్దరు ముక్కుపచ్చలారని చిన్నారుల్ని కిరాతకంగా అంతమొందించాడు. ఈ ఆరు హత్యలు గంటల్లోనే రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర కలకలం రేపాయి. పరారీలో ఉన్న నిందితుడిని పట్టిస్తే.. రూ.2 లక్షల నగదు బహుమతి ఇస్తామని ఫ్యూచర్ సిటీ కమిషనరేట్ పోలీసులు ఇప్పటికే ప్రకటించారు. ఈ ఘటన అనంతరం పోలీసు ఉన్నతాధికారులు షాబాద్ ఎస్సై రమేశ్‌ను సస్పెండ్ చేశారు.

# గానకోకిల శిష్టా జానకమ్మకు పేటలో ఘన నివాళి



**చిలకలూరిపేట , పెన్ పవర్, జూలై 12:** చిలకలూరిపేట : 'చిన్నారి పొన్నారి కిట్టయ్య' అంటూ తన మధురమైన గాత్రంతో అభిమానులను సంగీత ఒడిలో ఊయలలూపిన గానకోకిల, సంగీత సామ్రాజ్య మహారాణి శిష్టా జానకమ్మ (88) మృతి పట్ల పేట ఆదిత్య బ్రాహ్మణ సంఘం తీవ్ర సంతాపం వ్యక్తం చేసింది. సుమారు ఐదు దశాబ్దాల పాటు దేశంలోని అన్ని ప్రముఖ భాషలలో నేపథ్య గాయనిగా తనకంటూ ఒక సుస్థిర స్థానాన్ని ఏర్పరచుకున్న ఆమె మరణం సంగీత ప్రపంచానికి తీరని లోటని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆదిత్య బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక సంతాప సభను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా జానకమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు. ఈ నివాళి కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు ఏకా మారుతి రామశర్మ, కార్యదర్శి చంద్రమౌళి, కోశాధికారి శేషగిరిరావుతో పాటు పలువురు సంఘ సభ్యులు పాల్గొని ఆమె అందించిన సంగీత సేవలను స్మరించుకున్నారు.

# పవన్ కల్యాణ్ త్వరగా కోలుకొని, రెట్టింపు ఉత్సాహంతో ప్రజాసేవకు అంకితం కావాలి : ప్రత్తిపాటి

## హద్దులు మీరుతున్న సోషల్ మీడియా సైకోల కట్టడికి ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేయాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నాం : ప్రత్తిపాటి



**చిలకలూరిపేట , పెన్ పవర్, జూలై 12:** చిలకలూరిపేట : ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ కుడి భుజానికి జరిగిన శస్త్ర చికిత్స విజయవంతం కావడం మిక్కిలి సంతోషకరం. రొటేటరీ కఫ్ కండరాల సమస్యతో బాధపడుతూ ముంబైలోని ప్రముఖ ఆసుపత్రిలో చేరిన ఆయన త్వరగా కోలుకోవాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నాను. ప్రస్తుతం వైద్యుల పర్యవేక్షణలో ఉన్న డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, ప్రజల ఆశీస్సులు, దైవానుగ్రహంతో వేగంగా కోలుకొని, మెరుగైన ఆరోగ్యం, రెట్టింపు ఉత్సాహంతో ప్రజాసేవలో భాగం కావాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాను.

**సోషల్ మీడియా సైకోలకు చెక్ పెట్టాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం :** వికృతపోకడలతో, ప్రజల మనస్సుల్లో విషబీజాలు నాటుతూ, రాష్ట్రంలో విద్వేషాలు రేపి, విధ్వంస రచన చేస్తోన్న సోషల్ మీడియా సైకోలు, జగన్.. వైసీపీ పెంచి పోషిస్తున్న పేటీఎమ్ చిల్లర బ్యాచ్ ను కట్టడి చేయాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నాం. సోషల్ మీడియా సైకోలకు చెక్ పెట్టేందుకు ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేయాలన్న ప్రభుత్వ నిర్ణయంపై ప్రజల్లో హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి. ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా, దేశ సార్వభౌమాధికారాన్ని, మత సామరస్యాన్ని, లౌకికత్వాన్ని విచ్ఛిన్నం చేసేలా ప్రణాళికాబద్ధంగా సామాజిక మాధ్యమ వేదికలపై విషం చిమ్ముతున్న విషనాగుల కోరలు పీకాలన్న పాలకుల నిర్ణయానికి ఎల్లప్పుడూ ప్రజల మద్దతు ఉంటుంది. ప్రజా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం, చేపట్టబోయే చర్యలపై సోషల్ మీడియా సైకోలు పునరాలోచించుకుంటే మంచిది. కుటుంబసభ్యులు, ప్రజల దృష్టిలో దోషులుగా మారి జైళ్లలో మగ్గిపోతారో.. సత్ప్రవర్తనతో జీవితాలు చక్కబెట్టుకుంటారో వారే తేల్చుకోవాలి." అని ప్రత్తిపాటి ఆదివారం ఒక ప్రకటనలో సూచించారు. స్వార్థ రాజకీయ నాయకుల కపట ప్రేమ, మొసలికన్నీళ్లను నమ్మి ప్రజాకంటకులుగా, సంఘ విద్రోహులుగా మారి, ఉజ్వల భవిష్యత్ ఉన్న బంగారు జీవితాలను చేజేతులా నాశనం చేసుకోవద్దని ఆయన ఈ సందర్భంగా హితవు పలికారు.

# గ్రామీణ రహదారులకు డిజిటల్ గుర్తింపు

## - అత్యవసర, వాణిజ్య సేవలకు మరింత వేగం



**విజయవాడ, పెన్ పవర్, జులై, 12 :** గ్రామీణ భారతంలోని ప్రతి రహదారికి ప్రత్యేక గుర్తింపు కల్పించి, అత్యవసర సేవలు, తపాలా, కొరియర్, వాణిజ్య సేవలను వేగంగా ప్రజలకు చేరవేయాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం కీలక ప్రతిపాదనను ముందుకు తీసుకొచ్చింది. పంచాయతీ రాజ్ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన "గ్రామ అంతర్గత రోడ్ల కోడింగ్ మరియు గ్రేడింగ్ విధానం"పై ప్రజాభిప్రాయాలను ఆహ్వానించింది. ప్రస్తుతం గ్రామాల్లోని అంతర్గత రహదారులు అధికారికంగా మ్యాపింగ్ కాకపోవడంతో అంబులెన్స్‌లు, అగ్నిమాపక వాహనాలు, పోలీసు సిబ్బంది, తపాలా, కొరియర్ సేవలు సరైన చిరునామాలను గుర్తించడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారంగా ప్రతి గ్రామ రహదారికి ప్రత్యేక పేరు, కోడ్, డిజిటల్ మ్యాపింగ్, సైన్‌బోర్డులు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ప్రతిపాదించింది. ఈ విధానంలో గ్రామ రహదారులను మూడు విభాగాలుగా వర్గీకరిస్తారు. ప్రధాన రహదారులకు మెయిన్ రోడ్, వాటిని దాటే మార్గాలకు క్రాస్ రోడ్, ప్రధాన రహదారి నుంచి విడిపోయే చిన్న మార్గాలకు అండర్ రోడ్ పేర్లతో వరుస సంఖ్యలు కేటాయిస్తారు. రాష్ట్రం నుంచి గ్రామ స్థాయి వరకు గుర్తించేలా ప్రత్యేక ఆల్ఫా-న్యూమరిక్ కోడ్‌లను కూడా అందిస్తారు. ప్రతి రహదారికి తపాలా శాఖ అభివృద్ధి చేసిన డిజిపిన్ జియో-స్పేషియల్ కోడ్‌ను అనుసంధానిస్తారు. దీంతో ప్రతి రహదారి ఖచ్చితమైన భౌగోళిక స్థానంతో డిజిటల్ మ్యాప్‌లలో అందుబాటులో ఉంటుంది. అలాగే పంచాయతీ రాజ్ మంత్రిత్వ శాఖ రూపొందించిన గ్రామ్ మంచిత్ర డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లో అన్ని రహదారుల వివరాలు, కోడ్‌లు, నిర్వహణ సమాచారం అందుబాటులో ఉంటాయి. గ్రామ రహదారులపై స్థానిక భాషతో పాటు రోమనైజ్డ్ ఇంగ్లీష్‌లో సైన్‌బోర్డులు ఏర్పాటు చేసి, వాటిపై క్యూఆర్ కోడ్‌లను ముద్రిస్తారు. క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయడం ద్వారా రహదారి వివరాలు, నావిగేషన్ సమాచారం, నిర్వహణ చరిత్రను ప్రజలు సులభంగా తెలుసుకోవచ్చు. ఈ విధాన ప్రతిపాదనపై ప్రజల సూచనలు, అభిప్రాయాలను మైగవ్ పోర్టల్ ద్వారా ప్రభుత్వం ఆహ్వానిస్తోంది. అభిప్రాయాలు పంపేందుకు 2026 జూలై 14 చివరి తేదీగా నిర్ణయించింది. పౌరులు, ప్రజాప్రతినిధులు, విద్యావేత్తలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రైవేట్ రంగ సంస్థలు తమ సూచనలు అందించాలని పంచాయతీ రాజ్ మంత్రిత్వ శాఖ కోరింది. ఈ విధానం అమల్లోకి వస్తే గ్రామీణ ప్రాంతాల్లో అత్యవసర సేవలు వేగంగా అందడం, ప్రభుత్వ పథకాల అమలు మరింత సమర్థవంతంగా సాగడం, రహదారి పనుల్లో పారదర్శకత పెరగడం, చివరి మైలు వరకు సేవల డెలివరీ మెరుగుపడటం వంటి అనేక ప్రయోజనాలు కలుగనున్నాయని అధికారులు పేర్కొంటున్నారు.అవసరమైతే ఇదే అంశాన్ని టీవీ న్యూస్ రీడింగ్ స్క్రిప్ట్ లేదా షార్ట్ బులెటిన్ రూపంలో కూడా సిద్ధం చేయగలను.

# ఈ నెల 13న ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వినతుల స్వీకరణ : జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ




**విజయవాడ, పెన్ పవర్, జులై, 12 :** ఈ నెల 13వ తేదీ సోమవారం కలెక్టరేట్ లో ప్రజా స్నేహపూర్వక ప్రజా సమస్యల పరిష్కార వేదిక (మీకోసం ... పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం) కార్యక్రమం ద్వారా ప్రజల నుండి వినతులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజా సమస్యల పరిష్కారానికి పీజీఆర్ఎస్ ద్వారా అర్జీల స్వీకరణ చేపట్టనున్నట్లు తెలిపారు. కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంతో పాటు డివిజన్, మునిసిపల్, మండల కేంద్రాల్లో సంబంధిత అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి అర్జీలు స్వీకరిస్తారన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. అదేవిధంగా అర్జీదారులు తమ అర్జీలను వెబ్సైట్ నందు నమోదు చేసుకోవచ్చని .. నమోదైన అర్జీల స్థితి, సంబంధిత సమాచారం తెలుసుకునేందుకు 1100 కి నేరుగా కాల్ చేయవచ్చన్నార..

# ఆటోలో మరిచిపోయిన మొబైల్‌ను నిజాయితీగా అప్పగించిన ఆటో డ్రైవర్

## –శక్తి టీమ్ సహకారంతో యజమానికి అందజేత



**చీరాల, పెన్ పవర్ జులై 12:** హైదరాబాద్‌కు చెందిన బాబు అనే వ్యక్తి తన స్నేహితుడితో కలిసి చీరాల నుంచి ఆటోలో రామాపురం బీచ్ సమీపంలోని సీబ్రీజ్ ప్రాంతానికి వెళ్లాడు. బీచ్‌లో కొంతసేపు గడిపిన అనంతరం తన మొబైల్ ఫోన్ కనిపించకపోవడంతో ఆందోళన చెందుతూ వెతకడం ప్రారంభించాడు. అయితే, చీరాలకు చెందిన ఆటో డ్రైవర్ కోటేశ్వరరావు తన ఆటోను పరిశీలిస్తుండగా అందులో ఒక రెడ్మీ మొబైల్ ఫోన్ ఉండటాన్ని గమనించాడు. ఫోన్ తన వద్ద ఉంచుకోవాలని స్వార్థంగా ఆలోచించకుండా, వెంటనే రామాపురం బీచ్‌లోని సీబ్రీజ్ ప్రాంతంలో విధులు నిర్వహిస్తున్న శక్తి టీమ్ సభ్యులను సంప్రదించి ఫోన్‌ను వారికి అప్పగించాడు. శక్తి టీమ్ సభ్యులు చాకచక్యంగా స్పందించి ఫోన్ పోగొట్టుకున్న వ్యక్తిని గుర్తించి, ఆటో డ్రైవర్ కోటేశ్వరరావు చేతుల మీదుగా రెడ్మీ మొబైల్ ఫోన్‌ను బాధితుడికి అందజేశారు. తన మొబైల్ తిరిగి లభించడంతో హైదరాబాద్‌కు చెందిన బాబు ఆనందం వ్యక్తం చేస్తూ, నిజాయితీగా వ్యవహరించిన ఆటో డ్రైవర్ కోటేశ్వరరావుకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే, ఫోన్‌ను గుర్తించి సకాలంలో అందించేందుకు సహకరించిన శక్తి టీమ్ సభ్యులను కూడా అభినందించారు. ఈ సందర్భంగా శక్తి టీమ్ సభ్యులు మాట్లాడుతూ, ఇతరుల ఆస్తిపై ఆశపడకుండా ప్రతి ఒక్కరూ నిజాయితీతో వ్యవహరిస్తే సమాజంలో విశ్వాసం మరింత పెరుగుతుందని, ఇలాంటి మంచి పనులు అందరికీ ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు.

పెన్ పవర్
సెంట్రల్ ఆంధ్ర
ఏన్.టి.ఆర్ జిల్లా । కృష్ణా । గుంటూరు । పల్నాడు । బాపట్ల

# వత్సవాయి ఎంజేపీని జూనియర్ కళాశాలగా అప్ గ్రేడ్ చేస్తా రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత





**విజయవాడ, పెన్ పవర్, జులై, 12 :** పి4 విధానం చాలా గొప్పదని, ఈ విధానంతో పేదరికం దూరం చేయొచ్చునని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. సంపన్న వర్గాలు వారు తమ స్వస్థలాల అభివృద్ధికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. పీ 4 విధానంలో వత్సవాయి ఎంజేపీ స్కూల్ ను అభివృద్ధి చేసిన ఎన్ఆర్ఐ చిరుమామిళ్ల రాంబాబు ఎందరో దాతలకు స్ఫూర్తిగా నిలిచారని కొనియాడారు. వత్సవాయి ఎంజేపీ గురుకుల పాఠశాలను జూనియర్ కళాశాలగా అప్ గ్రేడ్ కు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. వత్సవాయి ఎంజేపీ బీసీ గురుకుల పాఠశాలలో పీ-4 విధానంలో ఎన్ఆర్ఐ చిరుమామిళ్ల రాంబాబు సాయంతో రూ.75 లక్షలతో నిర్మించిన డైనింగ్ హాల్, డార్మెటరీ ప్రారంభించిన మంత్రి సవిత ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. సీఎం చంద్రబాబు ఆశయాన్ని కొనసాగిస్తూ... పీ 4 విధానంలో రూ.75 లక్షలతో వత్సవాయి ఎంజేపీ స్కూల్ ను అభివృద్ధి చేసిన ఎన్ఆర్ఐ చిరుమామిళ్ల రాంబాబు దంపతులను అభినందించారు. ఎన్ఆర్ఐ చిరుమామిళ్ల రాంబాబు ఎంతో మంది దాతలకు స్ఫూర్తిగా నిలిచారన్నారు. సంపన్నవర్గాల్లోని దాతలు ముందుకొచ్చి, తమ గ్రామాల అభివృద్ధికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కార్పొరేట్ విద్యా సంస్థల కంటే ఎంజేపీ సీట్లకే డిమాండ్ ఎక్కువ ఉందన్నారు. ఈ ఏడాది టెన్త్, ఇంటర్ లో ఎంజేపీ విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించారని, తమ కూటమి ప్రభుత్వానికి ఫొటోలు, ప్రచారం పిచ్చిలేదన్నారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఫొటో తో విద్యా మిత్ర కిట్లు అందజేస్తున్నామన్నారు. విద్యా శాఖ మంత్రిగా నారా లోకేశ్ తీసుకొచ్చిన సంస్కరణల రాష్ట్రంలో విద్యాభివృద్ధికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. తల్లికి వందనం, విద్యా మిత్ర కిట్లు అందజేస్తున్నామన్నారు. గురుకుల పాఠశాలలను స్థాపించిన ఘనత అన్న ఎన్టీఆర్ దేనన్నారు. సీఎం చంద్రబాబు నేతృత్వంలో వందల సంఖ్యలో గురుకులాలు స్థాపించారన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 109 గురుకులాలు ఉండగా, ఈ ఏడాది కొత్తగా మరో 10 గురుకులాలను స్థాపిస్తున్నామన్నారు. ఆరు ఎంజేపీ బాలికల గురుకుల పాఠశాలలను జూనియర్ కళాశాలలుగా అప్ గ్రేడ్ చేశామన్నారు. రూ.500 కోట్ల సాస్కి నిధులతో ఎంజేపీ గురుకులాలకు శాశ్వత భవనాలు నిర్మిస్తున్నామన్నారు. కొత్తగా బీసీ హాస్టళ్లకు బదులు గురుకులాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించామన్నారు. ఎంజేపీ స్కూళ్లు, బీసీ హాస్టళ్లలో మౌలిక వసతులు కల్పిస్తున్నామని, ఆర్వో ప్లాంట్లు, సీసీ కెమెరాలు, ఇన్వర్టర్లు ఏర్పాటు చేశామని తెలిపారు. తరగతి గదులు, విశ్రాంతి గదుల్లో దోమలు రాకుండా దోమ తెరలు అమర్చామని, సన్నబియ్యంతో రుచికరమైన భోజనం అందిస్తున్నామని వెల్లడించారు. డైట్ ఛార్జీల బిల్లులు 10 శాతం పెంచబోతున్నామని మంత్రి సవిత తెలిపారు. వత్సవాయి ఎంజేపీ గురుకుల పాఠశాలను జూనియర్ కళాశాలగా అప్ గ్రేడ్ చేస్తామని మంత్రి సవిత హామీ ఇచ్చారు. ప్రస్తుతమున్న గురుకుల పాఠశాలకు మరికొంత స్థలం కేటాయిస్తే ప్రభుత్వం తరఫున శాశ్వత భవనం కూడా సమకూర్చుతామని తెలిపారు. వత్సవాయి ఎంజేపీ గురుకుల కళాశాలను రూ.కోటితో అభివృద్ధి చేసిన చిరుమామిళ్ల రాంబాబు, విజయలక్ష్మి దంపతుల సేవా నిరతిని మంత్రి కొనియాడారు. ఈ కార్యక్రమానికి హాజరైన చిరుమామిళ్ల కుమార్తెను రాధను మంత్రి సవిత సత్కరించారు. ఎంజేపీ గురుకుల విద్యార్థులకు ప్రభుత్వం అందజేసిన స్పోర్ట్స్ ట్రాక్ షూట్లను మంత్రి సవిత పంపిణీ చేశారు. అనంతరం విద్యార్థులతో కలిసి మంత్రి సవిత మధ్యాహ్న భోజనం చేశారు. అంతకుముందు ఎంజేపీ గురుకుల పాఠశాలలో డైనింగ్ హాల్, డార్మెటరీ రూమ్ లను మంత్రి సవిత ప్రారంభించారు. ఈ సందర్భంగా గురుకుల పాఠశాలలో తరగతి గదులను, విశ్రాంతి గదులను, వంట గదిని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), కేడీసీసీ బ్యాంకు చైర్మన్ నెట్టం రఘురామ్, గురుకుల పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, కూటమి నాయకులు, కార్యకర్తలుఅధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మరో రెండురోజులే సర్ : జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ



**విజయవాడ, పెన్ పవర్, జులై, 12 :** ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా ఎన్యూమరేషన్ ఫారాల సమర్పణకు మరో రెండురోజులు మాత్రమే గడువు మిగిలి ఉన్నందున, ఇంకా ఫారాలు సమర్పించని ఓటర్లు వెంటనే తమ పరిధిలోని బూత్ స్థాయి అధికారి (బీఎల్వో)కు ఫారాలు అందజేయాలని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ పిలుపునిచ్చారు. ఫారాల స్వీకరణకు ఈ నెల 14వ తేదీ చివరి గడువు కావడంతో ప్రతి ఓటర్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఫారాలు సమర్పించడంలో ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా బీఎల్వోలు, ప్రత్యేక శిబిరాలు, హెల్ప్ డెస్కులను సంప్రదించాలని తెలిపారు. ఓటర్లకు అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు క్షేత్రస్థాయిలో అధికారులు, బీఎల్వోలు నిరంతరం అందుబాటులో ఉన్నారని కలెక్టర్ తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రం పరిధిలో ఏర్పాటు చేసిన ప్రత్యేక శిబిరాలు సమర్థవంతంగా పనిచేస్తున్నాయని, ఓటర్లు వాటి సేవలను వినియోగించుకోవాలని కోరారు. ఇంకా ఎన్యూమరేషన్ ఫారాలు సమర్పించని కుటుంబ సభ్యులు, బంధువులు, పొరుగువారికి కూడా సమాచారం అందించి, గడువు తేదీలోగా ఫారాలు సమర్పించేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల సహకారంతో ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని విజయవంతం చేసి ఓటర్ల ఓటు భద్రతకు భరోసా కల్పించడం లక్ష్యమని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ పేర్కొన్నారు.

**అధికారులతో కలెక్టర్ టెలీ కాన్ఫరెన్స్ :** ఆదివారం ఈఆర్వోలు, ఏఈఆర్వోలు, ప్రత్యేక అధికారులతో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. మిగిలిన రెండు రోజులు ఎస్ఐఆర్ ప్రక్రియలో అత్యంత కీలకమైనవని, క్షేత్రస్థాయిలో అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఎన్యూమరేషన్ ఫారాల డిజిటైజేషన్‌లో పెండింగ్‌లో ఉన్న పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేసి నిర్దేశిత లక్ష్యాలను సాధించాలని ఆదేశించారు. బూత్ స్థాయి అధికారులు (బీఎల్వోలు), బూత్ స్థాయి ఏజెంట్లు (బీఎల్ఏలు)తో తప్పనిసరిగా సమావేశాలు నిర్వహించి ఎస్ఐఆర్ ప్రక్రియ పురోగతిని వివరించడంతో పాటు వారి సందేహాలను నివృత్తి చేయాలని సూచించారు.క్షేత్రస్థాయిలో అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి ఓటర్లకు అవసరమైన సహాయ సహకారాలు అందించాలని, ప్రతి పోలింగ్ కేంద్రం పరిధిలో ఏర్పాటు చేసిన ప్రత్యేక శిబిరాలు, హెల్ప్ డెస్కులు సమర్థవంతంగా పనిచేసేలా పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు.

**89.95 శాతం డిజిటైజేషన్:** జిల్లాలో సర్ ప్రక్రియలో భాగంగా ఎన్యూమరేషన్ ఫారాల డిజిటైజేషన్ సజావుగా సాగుతోంది. 15,41,222 (89.95 శాతం) ఎన్యూమరేషన్ ఫారాల డిజిటైజేషన్ పూర్తయింది. తిరువూరు నియోజకవర్గంలో 1,95,464 (93.65 శాతం), విజయవాడ పశ్చిమ 2,30,677 (89.76 శాతం), విజయవాడ మధ్య 2,40,082 (86.42 శాతం), విజయవాడ తూర్పు 2,37,936 (88.21 శాతం), మైలవరం 2,57,912 (90.44 శాతం), నందిగామ 1,89,343 (91.26 శాతం), జగ్గయ్యపేట 1,89,808 (91.45 శాతం) ఫారాల డిజిటైజేషన్ పూర్తయింది.

# రామాపురం బీచ్‌లో తప్పిపోయిన ఆరేళ్ల బాలుడిని క్షేమంగా తల్లిదండ్రులకు అప్పగించిన శక్తి టీమ్



**చీరాల, పెన్ పవర్, జూలై 12:** బాపట్ల జిల్లా చీరాల మండలంలోని రామాపురం సమీపంలోని సీబ్రీజ్ బీచ్‌లో తప్పిపోయిన ఆరేళ్ల బాలుడిని శక్తి టీమ్ సభ్యులు అప్రమత్తంగా వ్యవహరించి క్షేమంగా గుర్తించి తల్లిదండ్రులకు అప్పగించారు. బాపట్ల జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్, ఐపీఎస్ ఆదేశాల మేరకు, చీరాల సబ్ డివిజన్ డీఎస్పీ ఆధ్వర్యంలో శక్తి టీమ్ సభ్యులు సీబ్రీజ్ బీచ్ వద్ద విధులు నిర్వహిస్తున్నారు. ఈ సమయంలో హైదరాబాద్‌కు చెందిన మనోజ్, సౌజన్య దంపతులు తమ ఆరేళ్ల కుమారుడు గౌసిక్‌తో కలిసి బీచ్‌కు వచ్చారు. సముద్రంలో స్నానాలు చేస్తున్న సమయంలో బాలుడు కుటుంబ సభ్యులకు కనిపించకుండా పోవడంతో వారు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. ఎంత వెతికినా బాలుడు కనిపించకపోవడంతో అక్కడే విధుల్లో ఉన్న శక్తి టీమ్ సభ్యులు కానిస్టేబుల్ కె. సుబ్బారావు, మహిళా కానిస్టేబుల్ సీహెచ్. సునీతకు సమాచారం అందించారు. వెంటనే స్పందించిన శక్తి టీమ్ సభ్యులు పరిసర ప్రాంతాల్లో గాలింపు చేపట్టి కొద్ది సేపట్లోనే బాలుడు గౌసిక్‌ను గుర్తించి క్షేమంగా తల్లిదండ్రుల వద్దకు చేర్చారు. తమ కుమారుడిని సురక్షితంగా అప్పగించిన పోలీసు సిబ్బందికి బాలుడి తల్లిదండ్రులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా శక్తి టీమ్ సభ్యులు మాట్లాడుతూ, సముద్ర స్నానాలకు కుటుంబ సభ్యులతో వచ్చే పర్యాటకులు చిన్నారులపై ఎప్పటికప్పుడు ప్రత్యేక నిఘా ఉంచాలని, క్షణకాలం కూడా వారిని ఒంటరిగా వదిలేయవద్దని సూచించారు. బీచ్ ప్రాంతాల్లో పిల్లల భద్రత విషయంలో తల్లిదండ్రులు మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని విజ్ఞప్తి చేశారు.

# రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

అనంతపురం: నగరంలోని అశోక్‌నగర్ ఇండోర్ స్టేడియంలో రాష్ట్రస్థాయి బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్ ఎంపిక కోసం జిల్లా స్థాయి పోటీలను ఆదివారం నిర్వహించారు. అండర్–11 బాలిక సింగల్స్ విభాగంలో ఏ. హారిక, ఎస్.సన, అండర్–11 బాలికల డబుల్ విభాగంలో అనిత– వేద, ఏ.హర్షిత– ఎస్. సన, అండర్–11 బాలుర విభాగంలో ఏ. స్వరూప్, కే.రిత్విక్, అండర్–11 బాయ్స్ డబుల్స్ విభాగంలో ఆర్. హర్షిత్‌కుమార్– అయాన్, పి.స్వరూప్–హిమేష్ ఎంపికయ్యారు. ఈ సందర్భంగా బ్యాడ్మింటన్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బి.బుగ్గయ్య చౌదరి, సెక్రెటరీ ఏఎం.జయకుమార్, ఈసీ సభ్యులు ఎం. నరేష్, సి.రామాంజినేయులు, బి. బోగేష్, ట్రెజరర్ పి. శాంబమూర్తి ఎంపికై న క్రీడాకారులను అభినందించారు.

## బ్రిడ్జిపై నుంచి కారు బోల్తా

రొద్దం: మండల కేంద్రంలోని పెన్నానదిపై ఉన్న బిడ్జిపై నుంచి ఓ కారు బోల్తా పడింది. స్థానికుల వివరాలమేరకు పెనుకొండ వైపు నుంచి పావగడకు వెళుతున్న కారు రొద్దం సమీపంలోని బిడ్జి వద్దకు రాగానే అదుపు తప్పి కిందకు పడిపోయింది. అందులో ప్రయాణిస్తున్న ఇద్దరికి గాయాలయ్యాయి. వెంటనే వారిని పావగడ ఆస్పత్రికి తరలించారు. వారిని కర్ణాటక రాష్ట్రానికి చెందిన వారిగా గుర్తించారు.

# రోడ్డు ప్రమాదంలో చిన్నారి మృతి

**- ఏడుగురికి గాయాలు**

హిందూపురం: హిందూపురం సమీపంలోని సింగిరెడ్డిపల్లి సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో రెండేళ్ల చిన్నారి మృతి చెందగా ఏడుగురికి తీవ్ర గాయాలైయ్యాయి. వన్‌టౌన్ పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. హిందూపురం పట్టణంలోని మేళాపురానికి చెందిన చాంద్‌బాషా కుటుంబ సభ్యులు ఇందిరమ్మకాలనీలో బంధువులు పీర్ల పండుగ నిర్వహించడంతో అక్కడికి వెళ్లారు. శనివారం అర్ధరాత్రి ఆటోలో సింగిరెడ్డిపల్లిలో ఉన్న అక్కవారి ఇంటికి వెళ్లడానికి వెళ్తుండగా ఐచర్ వాహనం ఢీకొంది. ఈ ప్రమాదంలో హసిఫా (2) చిన్నారి మృతి చెందగా ఏడుగురికి తీవ్ర గాయాలయ్యాయి. చిన్నారి తల్లి యాస్మిన్‌తాజ్, ఆటోడ్రైవర్ పీర్‌వలి, మేనత్త నజీమా, అవ్వ షాంచార్, అమీనా, అర్హాన్‌లకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే వారిని బెంగళూరు, కర్నూలు ఆస్పత్రులకు తరలించారు. ఘటనపై వన్‌టౌన్ పోలీసులు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

# దరఖాస్తు గడువు పొడిగింపు

చిత్తూరు కలెక్టరేట్ : జాతీయ స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాల దరఖాస్తుకు గడువు పొడిగించినట్లు ఇన్‌చార్జ్ డీఈవో వెంకటేశ్వరరావు తెలిపారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఇప్పటికే జారీ చేసిన షెడ్యూల్‌లో మార్పులు చేస్తూ, ఆనన్‌లైన్ దరఖాస్తుల గడువును పొడిగిస్తున్నట్లు వెల్లడించారు. ఈ నెల 17వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పించారన్నారు. ఫైనల్ సబ్ మిషన్‌కు ఈ నెల 20వ తేదీ వరకు సమయం ఉందన్నారు. జిల్లాలోని అర్హులైన ఉపాధ్యాయులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేలా ఎంఈవోలు, హెచ్‌ఎంలు ప్రోత్సహించాలన్నారు. ప్రతి మండలం నుంచి కనీసం ఒక్కరైనా ఉపాధ్యాయులు నేషనల్ టీచర్ అవార్డ్సుకు దరఖాస్తు చేసేలా ఎంఈవోలు ప్రత్యేక చొరవ చూపాలని కోరారు.

# ముక్కంటి సేవకు పోటెత్తిన భక్తులు

శ్రీకాళహస్తి : శ్రీకాళహస్తీశ్వరాలయం ఆదివారం భక్త జనసంద్రంగా మారింది. వరుస సెలవులు రావడంతో సుమారు 36 వేలమంది భక్తులు దర్శించుకున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. రూ.500 అంతరాలయ దర్శనం 754, రూ.200 శీఘ్ర దర్శనం టికెట్ల ద్వారా 2,892 మంది, రూ.50ప్రత్యేక దర్శనం టికెట్ల ద్వారా 2,686మంది భక్తులు దర్శించుకున్నారు. ఇక రూ.500 రాహుకేతు టికెట్ల ద్వారా 4117 మంది, రూ.750 టికెట్ల ద్వారా 1,405, రూ.1,500 టికెట్ల ద్వారా 454మంది, రూ.2,500 టికెట్ల ద్వారా 356 మంది, రూ.5 వేల టికెట్ల ద్వారా 153 మంది భక్తులు పూజలు చేయించుకున్నారు. 17,593 ప్రసాదాలు అమ్ముడైనట్లు ఆలయ అధికారులు వివరించారు.

## నేడు పోలీసు గ్రీవెన్స్‌డే

చిత్తూరు అర్బన్: చిత్తూరులోని వన్‌టౌన్ పక్కన్న ఉన్న ఆర్ముడు రిజర్వు కార్యాలయంలో సోమ వారం ప్రజాఫిర్యాదుల కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్టు ఎస్పీ తుషార్‌డూడి తెలిపారు. ఉద యం 10.30 గంటలకు కార్యక్రమం ప్రారంభమ వుతుందన్నారు. ప్రజలు వారి సమస్యలు ఏవైనా ఉంటే తనను నేరు గా కలిసి మాట్లాడొచ్చన్నారు.

# నేడు డయల్ యువర్ ఎస్ఈ

చిత్తూరు కార్పొరేషన్: విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారం కోసం సోమవారం డయ ల్ యువర్ ఎస్ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ట్రాన్స్‌కో ఎస్ఈ అమర్‌బాబు తెలిపారు. సమస్యలపై వినియోగదారులు ఉదయం 8.30 ... 9.30 గంటల మధ్య 7993147979 నంబర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు.

## నేడు కలెక్టరేట్‌లో గ్రీవెన్స్

చిత్తూరు కలెక్టరేట్: కలెక్టరేట్‌లో సోమవారం ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు కలెక్టర్ సుమిత్ కుమార్‌గాంధీ తెలిపారు. ఆయన ఆదివారం విలేకరులతో మాట్లాడారు. ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు అధికారులు ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరిస్తారనిన్నారు. ఈ కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు తప్పక హాజరుకావాలని ఆదేశించారు. గైర్హాజరయ్యే వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# పోలీసులకు చిక్కిన గంజాయి స్మగ్లర్

చిత్తూరు అర్బన్: నగరంలో రెండు నెలల క్రితం పోలీస్ స్టేషన్ నుంచి పారిపోయిన గంజాయి స్మగ్లర్ జఫ్రీన్‌ను పోలీసులు పట్టుకున్నారు. కర్ణాటక–మహారాష్ట్ర రాష్ట్ర సరిహద్దులో ఉన్న భద్రావతి ప్రాంతానికి చెందిన ఇతడ్ని రెండు నెలల క్రితం వన్‌టౌన్ పోలీసులు పట్టుకున్నారు. ఆపై స్టేషన్‌లో కూర్చబెట్టగా.. పోలీసుల కళ్లుగప్పి పారిపోయాడు. పలు ప్రాంతాల్లో జఫ్రీన్ ఆచూకీ కోసం నిఘా ఉంచిన పోలీసులు, ఎట్టకేలకు అతడ్ని పట్టుకుని స్టేషన్‌కు తరలించారు.

# కాణిపాకం కిటకిట

కాణిపాకం: వరుస సెలవుల నేపథ్యంలో కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి ఆలయానికి ఆదివారం భక్తులు పోటెత్తారు. స్వామివారి దర్శనార్థం వచ్చిన భక్తులతో క్యూలైన్లు, మాడ వీధులు నిండిపోయాయి. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని, క్యూల్లో వేచి ఉన్న వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులు చర్యలు చేపట్టారు. దర్శన సేవలను నిరంతరం పర్యవేక్షిస్తున్నారు.

## రక్షణ గోడను ఢీకొన్న ఐచర్

**–తప్పిన ప్రాణాపాయం**

బంగారుపాళెం: మండలంలోని కొత్తపల్లె వద్ద చైన్నై–బెంగళూరు జాతీయ రహదారి ఫ్లైఓవర్‌పై ఆదివారం సాయంత్రం ఐచర్ వాహనం అదుపుతప్పి రక్షణగోడను ఢీకొంది. ఈ ఘటనతో తృటి లో ప్రాణాపాయం తప్పింది. బెంగళూరు నుంచి చైన్నైకి పూల బస్తాలను తరలిస్తున్న ఐచర్ వాహ నం కొత్తపల్లె ఫ్లైఓవర్‌పై గల రహదారిపైకి రాగా నే టైరు పగిలిపోయింది. అదుపుతప్పిన వాహ నం ఫ్లైఓవర్‌పై ఏర్పాటు చేసిన సేఫ్టీవాల్ (రక్షణగోడ)ను ఢీకొని వాలిపోయింది. ఐచర్ వాహనంలోని డ్రైవర్, క్లీనర్ ప్రాణాపాయం నుంచి బయటపడ్డారు. ఫ్లైఓవర్‌పై నుంచి ఐచర్ వాహ నం సర్వేసు రోడ్డుపై పడి ఉంటే ప్రాణ నష్టం జరిగి ఉండేదని వాహనదారులు తెలిపారు.

# అన్నా క్యాంటీన్ వద్ద వ్యక్తి మృతి

పలమనేరు: పట్టణంలోని అన్నాక్యాంటీన్ ఎదురుగా రోడ్డు డివైడర్‌పై నిద్రిస్తున్న వ్యక్తి కింద పడి మృతి చెందిన ఘటన ఆదివారం రాత్రి చోటుచేసుకుంది. ఇతను పట్టణంలోని రఘువీరారెడ్డి కాలనీకి చెందిన మార్కొండ (55)గా స్థాని కులు గుర్తించారు. తలకు దెబ్బ తగిలి మృతి చెంది ఉండొచ్చని స్థానికులు భావిస్తున్నారు. అయితే పోలీసుల విచారణలో పూర్తి వివరాలు తేలాల్సి ఉంది.

# కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్య

బంగారుపాళెం: కుటుంబ కలహాల కారణంగా ఆదివారం ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నట్లు హెడ్‌కానిస్టేబుల్ సయ్యద్‌దావూద్‌సాహెబ్ తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి.. మండలంలోని బొమ్మాయిపల్లె దళితవాడలో నివాసముంటున్న అశోక్ కుమారుడు ఉమాపతి(40) కి వివాహమైంది. కుటుంబ కలహాలతో మనస్తాపానికి గురై ఇంట్లో చీరతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసున్నాడు. ఈ విషయాన్ని గుర్తించిన కుటుంబ సభ్యులు పోలీసులకు సమాచారం చేరవేశారు. పోలీసులు ఘట నా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం బంగారుపాళెం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మృతుని తండ్రి అశోక్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్టు పోలీసులు తెలిపారు.

# పలువురికి పూలే అవార్డులు

పలమనేరు: పట్టణంలోని లయన్స్ సేవా కేంద్రంలో ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో వివిధ రాష్ట్రాలకు చెందిన 60 మందికి జ్యోతీరావు పూలే అవార్డులతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పట్టణానికి చెందిన వివిధన విభాగాల్లో సేవలందించిన వారికి అవార్డులు దక్కాయి. ఇందులో నిర్వాహకులు పూసల రవి తదితరులు పాల్గొన్నారు.

# కారును ఢీకొన్న ఐచర్ వాహనం

గంగవరం: మండలంలోని బైపాస్ రోడ్డులో వెళ్తున్న కారును ఆదివారం ఐచర్ వాహనం వెనుక నుంచి ఢీకొట్టింది. పోలీసుల కథనం మేరకు.. కారు బెంగళూరు వైపు నుంచి తిరుపతి వైపు వెళుతోంది. మండలంలోని బైపాస్ రోడ్డులో వేగంగా వచ్చిన ఐచర్ వాహనం కారుని వెనుక నుంచి ఢీకొంది. ఈ ప్రమాదంలో కారులో ఉన్న వారికి ఎలాంటి ప్రమాదం జరగలేదు. కారు వెనుక భాగం పూర్తిగా ధ్వంసమైంది. కారుని ఢీకొట్టిన తర్వాత ఐచర్ వాహనం ఆపకుండా వెళ్లిపోయినట్టు బాధితులు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఆలయాభివృద్ధికి విరాళం

పూతలపట్టు(యాదమరి): పూతలపట్టు మండల కేంద్రంలోని అంకాళ పరమేశ్వరి ఆలయ ఉత్సవాల్లో రాష్ట్ర మేధావుల ఐక్య వేదిక కార్యదర్శి, వైఎస్సార్‌సీపీ నాయకులు జగదీశ్వర్‌రెడ్డి తన ఉదారత చాటుకున్నారు. ఈ ఉత్సవాలకు ఆయన రూ.లక్ష విరాళమిచ్చారు. ఆయనకు పూజారులు, ఆలయ కమిటీ సభ్యులు పూర్ణకుంభ స్వాగతం పలికి, ప్రత్యేక దర్శనానంతరం తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆయనను గ్రామస్తులు, ఆలయ కమిటీ సభ్యులు సత్కరించారు. జగదీశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ, లోకకల్యాణం కోసం, గ్రామ ప్రజల క్షేమం కోసం ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఆలయాల అభివృద్ధి, సేవా కార్యక్రమాలకు తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, పార్టీ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఎల్‌నినో పంజా!

**ఉక్కపోతతో జనం బెంబేలు**

**40 డిగ్రీలు దాటుతున్న ఉష్ణోగ్రతలు**

తిరుపతి తుడా : పసిఫిక్ మహాసముద్రంలో ఉపరిత ఉష్ణోగ్రతలు సాధారణంగా కంటే అధికంగా మారడంతో ఏర్పడిన ఎన్‌నినో పంజా విసురుతోంది. దీని ప్రభావం వల్ల వర్షపాతంలో తీవ్రమైన మార్పులు ఉంటాయి. కరువు పరిస్థితులు తలెత్తుతాయి. ఉష్ణోగ్రతలు పెరుగుతాయి. రుతుపవనాలపై ప్రతికూల ప్రభావం ఉంటుంది. ఈ క్రమంలో ఎల్‌నినో కారణంగా వాతావరణం వేడెక్కుతోంది. జిల్లావ్యాప్తంగా ఉదయం 7 గంటల నుంచే భానుడు భగభగమంటూ నిప్పులు కురిపిస్తున్నాడు. సాయంత్రం 6 గంటల వరకు ఇదే పరిస్థితి ఉంటోంది. మండే ఎండలతో పాటు అధిక ఉక్కపోత ప్రజలను బెంబేలెత్తిస్తోంది. వేసవిని తలపించేలా ఉష్ణోగ్రతలు నమోదవుతుండడంతో ఇబ్బందులు తప్పడంలేదు. మరి కొన్ని రోజులు ఇదే పరిస్థితి కొనసాగుతుందని వాతావరణ శాఖ నిపుణులు హెచ్చరిస్తున్నారు.

# శ్రీసిటీకి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు

శ్రీసిటీ(వరదయ్యపాళెం): దక్షిణ కొరియాలో ఈనెల 5 నుంచి 11వ తేదీ వరకు జరిగిన పెట్టుబడుల ప్రచార పర్యటనలో శ్రీసిటీ ప్రధాన ఆకర్షణగా నిలిచింది. ఆంధ్రప్రదేశ్‌ను ప్రపంచ పెట్టుబడుల గమ్యస్థానంగా ప్రమోట్ చేసే క్రమంలో జరిగిన ఈ పర్యటనలో శ్రీసిటీ బ్రాండ్‌కు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు లభించింది. సియోల్, బుసాన్ నగరాల్లో జరిగిన ఉన్నత స్థాయి సమావేశాలు, పారిశ్రామిక వేత్తలతో జరిగిన చర్చల్లో.. ప్లగ్–అండ్–ప్లే పారిశ్రామిక హబ్‌గా శ్రీసిటీని పరిచయం చేయడం పట్ల కొరియా కంపెనీల నుంచి మంచి స్పందన వచ్చింది.

**చర్చల్లో** : ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్, సోలమ్ గ్రూప్, హ్యుందాయ్ మొబిస్, సియోల్ సెమికండక్టర్, సునిక్ సిస్టమ్స్, సామ్‌సంగ్ ఎలక్ట్రానిక్స్, మోటివ్ లింక్, హ్యోసంగ్ హెవీ ఇండస్ట్రీస్ తదితరాలు పాల్గొన్నారు. ఈ పర్యటన ద్వారా శ్రీసిటీని ప్రపంచ స్థాయి పారిశ్రామిక కేంద్రంగా ప్రముఖ కొరియా కంపెనీలు, పరిశ్రమల సమాఖ్యలు, ప్రభుత్వ సంస్థలకు సమర్థవంతంగా పరిచయం చేయగలిగామని శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌కు అంతర్జాతీయ పెట్టుబడుల అవకాశాలు మరింత బలోపేతం కావడానికి ఈ పర్యటన దోహదపడిందని ఆయన పేర్కొన్నారు.

# 14 మంది అధ్యాపకులకు పదోన్నతి

తిరుపతి సిటీ: ఉమ్మడి చిత్తూరు జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో జూనియర్ లెక్చరర్లుగా పనిచేస్తున్న 14 మందికి డిగ్రీ అధ్యాపకులుగా పదోన్నతి లభించింది. ఈ మేరకు జిల్లాలోని అన్ని డిగ్రీ కళాశాలల్లో ఆదివారం వెబ్ కౌన్సెలింగ్ నిర్వహించారు. జూనియర్ లెక్చర్లర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రవి, సభ్యులు కిషోర్, డిగ్రీ కళాశాలల అసోసియేషన్ అధ్యక్షులు నరసింహులు, నాన్ టీచింగ్ అసోసియేషన్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు విశ్వేశ్వరరెడ్డి, ప్రిన్సిపాళ్లు పదోన్నతి పొందిన అధ్యాపకులకు అఽభినందనలు తెలిపారు.

## టీటీడీకి రూ.10 లక్షల విరాళం

తిరుమల : హైదరాబాద్‌కు చెందిన కె.వెంకటేశ్వర్లు ఆదివారం టీటీడీ ఎస్వీ ప్రాణదాన ట్రస్టుకు రూ.10 లక్షల విరాళం అందించారు. ఈ మేరకు టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడుకు డీడీని అందజేశారు.

# క్రీడా రంగానికి మరింత ప్రోత్సాహం

తిరుపతి అర్బన్ : క్రీడా రంగానికి మరింత ప్రోత్సాహం అందిద్దామని ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం పిలుపునిచ్చారు. ఆదివారం తిరుపతి గొల్లవానిగుంటలోని ఎన్టీఆర్ స్టేడియంలో రాష్ట్రస్థాయి క్రికెట్ టోర్నమెంట్ ఫర్ ది బిల్డ్ చేపట్టారు. ఈ సందర్భంగా గట్ల పౌండేషన్ ఆధ్వర్యంలో అర్జున్ అవార్డు గ్రహిత అజయ్‌కుమార్‌రెడ్డి పేరిట క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. విజేతలకు ఎమ్మెల్సీ సిపాయి సుబ్రమణ్యం చేతుల మీదుగా బహుమతులు అందించారు. వైఎస్ బాబు, జేఏసీ ఓడీసీ సెక్రటరీ మునిలక్ష్మి, బిగ్‌బాస్ విన్నర్ కల్యాణ్ పగడాల పాల్గొన్నారు.

## అమ్మవారి సేవలో ఎన్నికల కమిషన్ కార్యదర్శి

చంద్రగిరి : తిరుచానూరు శ్రీపద్మావతి అమ్మవారిని భారత ఎన్నికల కమిషనర్ కార్యదర్శి నవీన్‌కుమా ర్, కమిషన్ బృందం సభ్యులు అనితక్రేజా, ఉదత్‌కుమార్ దర్శించుకున్నారు. ఆలయం వద్దకు చేరుకున్న ఆయనకు ఆర్డీఓ రామ్మోహన్, ఆలయ అధికారులు స్వాగతం పలికి, ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. ముందుగా ఆలయ ధ్వజస్తంభం వద్ద మొక్కుకుని, అమ్మవారి మూలమూర్తిని దర్శించుకున్నారు. దర్శనానంతరం ఆలయ ఆశీర్వాద మండపంలో వేద పండితులు ఆశీర్వచనం పలుకగా, అధికారులు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

# నేడు, రేపు దస్తావేజులేఖరుల పెన్‌డౌన్

కర్నూలు(సెంట్రల్): ప్రైవేట్‌లో రిజిస్ట్రేషన్ సేవా కేంద్రాల ఏర్పాటును నిరసిస్తూ సోమ, మంగళవారాల్లో దస్తావేజుల పెన్‌డౌన్ ఉంటుందని దస్తావేజుల సంక్షేమ సంఘం గౌరవాధ్యక్షుడు ఎస్ఏ రెహామాన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జీఓ నంబర్ 396ను రద్దు చేయాలని కోరుతూ చేపట్టే పెన్‌డౌన్ కార్యక్రమానికి ప్రజలు సహకరించాలని కోరారు. స్టాంప్స్‌అండ్ రిజిస్ట్రేషన్ డిపార్టుమెంట్‌ను ప్రైవేట్‌కు అప్పగించేందుకు ప్రభుత్వం పూనుకోవడం అన్యాయమన్నారు. అదే జరిగితే ఏళ్లుగా దస్తావేజు లేఖరులుగా పని చేస్తున్న వారు జీవన భృతిని కోల్పోతారన్నారు. ప్రభుత్వం వెంటనే తన ప్రతిపాదనను వెనక్కి తీసుకోవాలని, లేదంటే రాబోయే రోజుల్లో పోరాటాలను ఉద్ధృతం చేస్తామన్నారు.

## 15న 'పరిష్కార వేదిక'

అనంతపురం అర్బన్: ప్రజాసమస్యల పరిష్కార వేదిక, రెవెన్యూ క్లినిక్ కార్యక్రమాలను సోమవారానికి బదులుగా ఈ నెల 15న నిర్వహించనున్నట్లు కలెక్టర్ ఆనంద్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్)లో భాగంగా చేపట్టిన ఎన్యుమరేషన్ ఫారాలు స్వీకరణ, డిజిటలైజేషన్ ప్రక్రియ 14 తేదీతో ముగుస్తుందని, ఈ ప్రక్రియలో చివరి దశ 13, 14 తేదీలు చాలా కీలకమని పేర్కొన్నారు. ఈ రెండు రోజులు అధికారులు, సిబ్బంది పూర్తిగా క్షేత్రస్థాయిలో పనిచేయాల్సి ఉంటుందని తెలిపారు. ఈ నేపథ్యంలో 13న నిర్వహించాల్సిన పరిష్కార వేదిక, రెవెన్యూ క్లినిక్‌ను 15వ తేదీన ఉదయం 9 గంటలకు కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవన్‌లో నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి సోమవారం కలెక్టరేట్‌కు రావొద్దని సూచించారు.

## నేడు డయల్ యువర్ - ఎస్పీడీసీఎల్ సీఎండీ

అనంతపురం టౌన్: విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారం కోసం సోమవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు డయల్ యువర్ ఎస్పీడీసీఎల్ సీఎండీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సీఎండీ శివశంకర్ లోతేటి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ సమస్యలున్న వినియోగదారులు 89777 16661 నంబర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు. ఫోన్ చేసే వినియోగదారులు తమ విద్యుత్ సర్వీస్ నంబర్‌ను తప్పకుండా తెలియజేయాలని పేర్కొన్నారు.

**జిల్లాలో డయల్ యువర్ ఎస్ఈ :** జిల్లాలో డయల్ యువర్ ఎస్ఈ కార్యక్రమాన్ని సోమవారం ఉదయం 8.30 నుంచి 9.30 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు విద్యుత్ శాఖ ఎస్ఈ శేషాద్రి శేఖర్ తెలిపారు. వినియోగదారులు 08554- 272943, 91547 90350 నంబర్లకు ఫోన్ ద్వారా ఫిర్యాదు చేయాలన్నారు.

## 15 నుంచి క్రీడా వేడుకలు

అనంతపురం టౌన్: హాకీ దిగ్గజం మేజర్ ధ్యాన్‌చంద్ జయంతిని పురస్కరించుకొని ఈ నెల 15 నుంచి ఆగస్టు 25 వరకు క్రీడా దినోత్సవ వేడుకలను నిర్వహిస్తున్నట్లు క్రీడా ప్రాధికార సంస్థ నిర్వాహకులు తెలిపారు. ఆగస్టు 1 నుంచి 15 వరకు జిల్లాస్థాయి పోటీలు, ఆగస్టు 20 నుంచి 25 వరకు రాష్ట్రస్థాయి పోటీలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. క్రీడా దినోత్సవంలో భాగంగా వివిధ రకాల అథ్లెటిక్స్, ఆర్చరీ, బ్యాడ్మింటన్, బాస్కెట్‌బాల్, చెస్, హాకీ, కబడ్డీ, ఖోఖో, వెయిట్ లిఫ్టింగ్, వాలీబాల్, యోగా, బాక్సింగ్ తదితర క్రీడా పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. ఆసక్తి గల క్రీడాకారులు www.sports.ap.gov.inలో పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు.

## కోడి పందేల స్థావరంపై పోలీసుల దాడి

పుట్లూరు: మండలంలోని మడుగుపల్లి గ్రామ సమీపంలో గుట్టుచప్పుడు కాకుండా నిర్వహిస్తున్న కోడి పందేల స్థావరంపై పోలీసులు దాడులు చేశారు. నార్పల-పుట్లూరు మండలాల సరిహద్దు ప్రాంతంలో ఈ పందేలను గుట్టుచప్పుడు కాకుండా నిర్వహిస్తుండగా భారీగా బెట్టింగ్‌లు వేస్తున్నట్లు సమాచారం రావడంతో పోలీసులు దాడులు నిర్వహించారు. పోలీసుల సమాచారాన్ని తెలుసుకున్న దాదాపు 50 మందికి పైగా ఉన్న జూదరులు అక్కడి నుంచి పరారయ్యారు. అయితే కోడి పందేల స్థావరం వద్ద మూడు పందెం కోళ్లతో పాటు 39 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకుని వాటిని పుట్లూరు పోలీస్‌స్టేషన్‌కు తరలించినట్లు ఎస్ఐ సురేంద్రబాబు తెలిపారు. స్వాధీనం చేసుకున్న ద్విచక్ర వాహనాలను సీఐ సత్యబాబు పరిశీలించారు.

## యోగా పోటీల్లో భాగస్వాములు కండి

అనంతపురం కల్చరల్: యోగాసనా స్పోర్ట్స్ అసోసియేషన్ జిల్లాశాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి యోగాసనా పోటీలు ఈనెల 19న జరగనున్నాయి. ఈ మేరకు నగరంలోని అసోసియేషన్ కార్యాలయంలో పోస్టర్లను ఆవిష్కరించారు. ఆ సంఘం చీఫ్ పాట్రన్ కేవీ రమణ, అధ్యక్షుడు మెళవాయి రాజశేఖరరెడ్డి, యోగా గురువులు మారుతీప్రసాద్, ఆంజనేయులు, దివాకర్ పోటీల వివరాలు తెలిపారు. వచ్చే ఆదివారం ఉదయం 7 గంటల నుంచి ప్రారంభయ్యే పోటీల్లో స్త్రీ, పురుషుల విభాగాలు వేర్వేరుగా ఉంటాయన్నారు. ఒక యోగా క్రీడాకారుడు రెండు విభాగాల్లో మాత్రమే పాల్గొనాల్సి ఉంటుందన్నారు. ట్రెడిషనల్ యోగా, ఆర్టిస్టిక్ యోగాసనా సింగిల్, ఆర్టిస్టిక్ యోగాసనా పెయిర్, రిథమిక్ పెయిర్ విభాగాల్లో పోటీలు జరుగుతాయన్నారు. ఆసక్తి కల్గిన వారు 9963028694, 9440288899 నంబర్లకు ఫోన్ చేసి తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. ప్రతిభ చూపిన వారిని రాష్ట్రస్థాయి యోగా పోటీలకు ఎంపిక చేస్తామన్నారు.

# భూగర్భ జలాలు ఢమాల్

**సమృద్ధిగా కురవని వర్షాలు**
**డేంజర్ జోన్‌లో ఐదు మండలాలు**
**మరికొన్ని మండలాల్లో తగ్గుతున్న భూగర్భ జలాలు**
**జిల్లా తాజా నీటిమట్టం 13.61 మీటర్లుగా నమోదు**
**జిల్లాలో తాగు -సాగునీటికి పొంచి ఉన్న కష్టాలు**

అనంతపురం అగ్రికల్చర్: జూన్ నుంచి అక్టోబర్ ఆఖరు వరకు వర్షాకాలం సీజన్ ఉంటుంది. ఆ తర్వాత డిసెంబర్ నుంచి చలి మొదలవుతుంది. ఈ ఐదు నెలల్లో కురిసే వర్షాలపై ఖరీఫ్, రబీ పంటల సాగు ఆధారపడి ఉంటుంది. ఏడాది పొడవునా జిల్లా వార్షిక వర్షపాతం 514.2 మి.మీ కాగా అందులో జూన్ నుంచి అక్టోబర్ మధ్య ఐదు నెలల కాలంలోనే సాధారణంగా 422.2 మి.మీ వర్షం కురవాలి. మిగతా ఏడు నెలల కాలంలో కేవలం 92 మి.మీగా గుర్తించారు. భూగర్భజలాలు పెరగాలంటే ఈ ఐదు నెలలు కీలకం. అయితే అందుకు అనుగుణంగా వరుణుడు కరుణించడం లేదు. దీంతో భూగర్భజలాలు ఒక్క ఇంచు కూడా పైకి రాని పరిస్థితి నెలకొంది. జూన్ 15 తర్వాత దాదాపు నెల కావస్తున్నా ఎక్కడా పట్టుమని 10 మి.మీ మేర తేలికపాటి వర్షం కూడా కురవలేదు.

**భయపెడుతున్న భూగర్భజలాలు :** జిల్లా వ్యాప్తంగా 94 ప్రాంతాల్లో ఉన్న ఫిజోమీటర్ల నుంచి భూగర్భజలశాఖ తాజాగా సేకరించిన గణాంకాల ప్రకారం తాజా సగటు నీటిమట్టం 13.61 మీటర్లుగా నమోదైంది. వర్షాకాలంలో 10 మీటర్లకు చేరుకుంటాయని భావించగా... ఈ స్థాయిలో ఉండటం ఆందోళన కలిగించేదిగా భావిస్తున్నారు. ఇదే పరిస్థితి మరికొద్ది రోజులు కొనసాగితే మున్ముందు పశుగ్రాసం లేక పాడి, పశుపోషణకు విఘాతం కలగవచ్చంటున్నారు. అలాగే పట్టు, పండ్లతోటల మనుగడకు కష్టమనే ఆందోళన వ్యక్తమవుతోంది. సగటు నీటిమట్టం 13.61 మీటర్లుగా నమోదైనా... మరికొన్ని ప్రాంతాల్లో ప్రమాదఘంటికలు మోగిస్తున్నాయి. యాడికి మండలం నగరూరు ఫిజోమీటర్‌లో భూగర్భజలాలు ఏకంగా 69.95 మీటర్లకు క్షీణించిపోవడం చూస్తే పరిస్థితి తీవ్రత అర్థమవుతుంది. అలాగే కుందుర్పి మండలం ఎర్రగుంటలో 53.18 మీటర్లు, శెట్టూరు మండలం చెర్లోపల్లి ఫిజోమీటర్‌లో 43.92 మీటర్లు, అనుంపల్లిలో 40.4 మీటర్లు, పుట్లూరులో 40.4 మీటర్లు, యాడికి మండలం కోనుప్పలపాడులో 38 మీటర్లు, రాయలచెరువులో 36.5 మీటర్లు, కళ్యాణదుర్గం బట్టువానిపల్లిలో 31.1 మీటర్లు.... ఇలా చాలా ప్రాంతాల్లో భూగర్భ జలాలు అడుగంటిపోతున్నాయి.

**డేంజర్ బెల్స్ :** పరిమితికి మించి నీటి వినియోగం, వర్షాభావ పరిస్థితుల కారణంగా కళ్యాణదుర్గం, శెట్టూరు, యాడికి, కుందుర్పి, పుట్లూరు మండలాలు డేంజర్ జోన్‌లో కొనసాగుతున్నాయి. వీటితో పాటు గుత్తి, బెళుగుప్ప, డి.హీరేహాళ్, కణేకల్లు, రాయదుర్గం, గుమ్మఘట్ట, బ్రహ్మసముద్రం, తాడిపత్రి, కూడేరు, పామిడి, శింగనమల, యల్లనూరు తదితర మండలాల్లో కూడా క్రమంగా నీటిమట్టం తగ్గుముఖం పట్టినట్లు గుర్తించారు. ఎల్-నినో ఉన్నందున వర్షాలు గతితప్పుతుండటంతో మున్ముందు తాగునీటి కటకటలు, సాగునీటి ఇక్కట్లు ఎదురయ్యే అవకాశాలు మెండుగా ఉన్నాయని అంచనా వేస్తున్నారు. దీనికితోడు కరువును ఎదుర్కొనే కార్యాచరణ ప్రణాళికలను చంద్రబాబు సర్కారు అమలు చేసే పరిస్థితి కనిపించడం లేదని రైతులు వాపోతున్నారు.

నైరుతి రుతుపవనాలపై ఎల్-నినో ఎఫెక్ట్ స్పష్టంగా కనిపిస్తోంది. సోమాలియాజెట్, ఎంజేవో లాంటి వాతావరణ పరిస్థితులు కూడా ప్రతికూలంగా ఉండటంతో వరుణుడు కరుణించడం లేదు. ఉష్ణోగ్రతలు స్థిరంగా నమోదు కావడం లేదు. 20 నుంచి 25 కిలోమీటర్ల వేగంతో బలమైన గాలులు వీస్తున్నాయి. ఉక్కపోత కొనసాగుతోంది. ఇలా విచిత్రమైన వాతావ'రణం' మధ్య జిల్లాలో లో ఒకవైపు లక్షల ఎకరాల ఖరీఫ్ అల్లకల్లోలమవుతుండగా... మరోవైపు భూగర్భజలాలు అడుగంటుతుండటం రైతులకు కంటిమీద కునుకులేకుండా చేస్తోంది.

# ముమ్మరంగా 'సర్'

**జిల్లాలో 91 శాతానికి చేరిన సర్ ప్రక్రియ**
**11.39 లక్షల మంది ఓటర్ల వివరాలు డిజిటలైజేషన్ పూర్తి**
**మరో రెండు రోజుల్లో ప్రక్రియ పూర్తికి చర్యలు**

చిత్తూరు కలెక్టరేట్ : జిల్లాలో సర్ ప్రక్రియ ముమ్మరంగా సాగుతోందని కలెక్టర్ సుమిత్‌కుమార్‌గాంధీ తెలిపారు. ఆయన ఆదివారం కలెక్టరేట్‌లో విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలో సర్ ప్రక్రియ అత్యంత వేగంగా, పారదర్శకంగా కొనసాగుతోందన్నారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 13,40,126 మంది ఓటర్లకు సంబంధించి డిజిటలైజేషన్ ప్రక్రియ చేపట్టగా, ఇప్పటివరకు 11,39,840 మంది (84.37శాతం) ఓటర్ల వివరాల డిజిటలైజేషన్ పూర్తయిందన్నారు. క్షేత్ర స్థాయి ధృవీకరణ ప్రక్రియతో కలుపుకుని జిల్లాలో మొత్తం 91 శాతం పురోగతి సాధించామన్నారు. మిగిలిన ప్రక్రియను మరో రెండు రోజుల్లో పూర్తి చేస్తామని వెల్లడించారు.

**అర్హత లేని ఓట్లపై ప్రత్యేక నిఘా :** క్షేత్ర స్థాయి పరిశీలనలో అర్హత లేని ఓటర్ల పై ప్రత్యేక నిఘా ఉందని కలెక్టర్ తెలిపారు. నిబంధనల ప్రకారం పూర్తిగా పరిశీలించిన అనంతరం మాత్రమే వీటిపై తుది నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేశారు. ఇప్పటి వరకు నిర్వహించిన ప్రక్రియలో మృతి చెందిన ఓటర్లు దాదాపు 27 వేల మంది, శాశ్వతంగా వలస వెళ్లిన ఓటర్లు 15 వేల నుంచి 16 వేల ఓటర్లు, డూప్లికేట్ ఓటర్లు 10 వేల మంది, చిరునామాతో లభ్యం కాని వారు దాదాపు 3 వేల మంది ఉన్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు జిల్లాలోని 11,39,840 మంది ఓటర్ల డిజిటలైజేషన్ పూర్తయిందని వెల్లడించారు.

**సంతకం తప్పనిసరి :** సర్ ప్రక్రియలో భాగంగా ఓటర్లు వారి కుటుంబ సభ్యులు సంబంధిత ఫారంపై తప్పనిసరిగా సంతకం చేయాలని కలెక్టర్ వెల్లడించారు. సంతకం చేయని పక్షంలో వారి పేర్లు రాబోయే ముసాయిదా ఓటరు జాబితాలో ఉండకపోవచ్చని స్పష్టం చేశా రు. ఇంకా సమయం ఉన్నందున, ఓటర్లు వెంటనే సంబంధిత బీఎల్‌వో, ఎన్నికల సిబ్బందిని సంప్రదించి ప్రక్రియను పూర్తి చేసుకోవాలన్నారు. ఇప్పటివరకు సర్ ప్రక్రియపై ఎలాంటి నిర్దిష్ట ఫిర్యాదులు రాలేదని, ఒకవేళ ఏవైనా అభ్యంతరాలు ఉంటే సంబంధిత బీఎల్‌వో వివరాలతో జిల్లా ఎన్నికల అధికారికి అందజేస్తే తక్షణమే విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కాగా, జూలై 13, 14, 15 తేదీల్లో ఎస్ఐఆర్ పురోగతిపై వరుసగా వివరాలు విడుదల చేస్తామని కలెక్టర్ తెలిపారు.

# ఓటరుగా నమోదు చేసుకో!

**ఎన్నికల సంఘం కీలక నిర్ణయం!**
**జనవరి 1తో పాటు ఏడాదంతా నాలుగు అర్హత తేదీల ప్రకటన**
**18 ఏళ్లు నిండిన వెంటనే ఓటు హక్కు జాబితాలో చేరనున్న సరికొత్త ఓటర్లు**
**జిల్లాలో 25 వేల మందికి పైగా యువతకు దక్కనున్న సువర్ణావకాశం**

చిత్తూరు కలెక్టరేట్ : ప్రజాస్వామ్య ప్రక్రియలో యువత భాగస్వామ్యాన్ని మరింత పెంచడమే లక్ష్యంగా కేంద్ర ఎన్నికల సంఘం చారిత్రాత్మక నిర్ణయాన్ని తీసుకుంది. ఇకపై 17 ఏళ్లు నిండిన యువతీ యువకులు ముందస్తుగానే (అడ్వాన్స్డ్ అప్లికేషన్) ఓటరు జాబితాలో పేరు నమోదు కోసం దరఖాస్తు చేసుకునే సదుపాయాన్ని కల్పించింది. అయితే, ముందస్తుగా దరఖాస్తు చేసుకున్నప్పటికీ, వారికి 18 ఏళ్లు పూర్తిగా నిండిన తర్వాతే తుది ఓటరు జాబితాలో పేరు నమోదు కావడంతో పాటు ఓటు హక్కు లభిస్తుంది.

**మారిన నిబంధనలు :** గతంలో ఉన్న నిబంధనల ప్రకారం.. కేవలం జనవరి 1 నాటికి 18 ఏళ్లు పూర్తి చేసుకున్న వారికి మాత్రమే ఓటరుగా నమోదు చేసుకునే అవకాశం ఉండేది. జనవరి 2న 18 ఏళ్లు నిండినా.. ఓటరుగా నమోదు కావడానికి మరో ఏడాది పాటు వేచి చూడాల్సి వచ్చేది. యువత ఎదుర్కొంటున్న ఈ ప్రధాన సమస్యను పరిష్కరించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రజాప్రాతినిధ్య చట్టంలో కీలక సవరణలు తీసుకొచ్చింది. దీని ప్రకారం కేంద్ర ఎన్నికల సంఘం సంవత్సరానికి నాలుగు అర్హత తేదీలను అందుబాటులోకి తెచ్చింది. జనవరి 1, ఏప్రిల్ 1, జూలై 1, అక్టోబర్ 1 ఈ నాలుగు తేదీల్లో ఏదో ఒక తేదీ నాటికి 18 సంవత్సరాలు నిండే యువత, తాము 18 ఏళ్లు నిండడానికి కొన్ని నెలల ముందే ఫారం 6 ద్వారా ముందస్తుగా దరఖాస్తు చేసుకోవచ్చు.

**యువతా మేలుకో:** కేంద్ర ఎన్నికల సంఘం తీసున్న ఈ నిర్ణయంతో జిల్లాలో సుమారు 25 వేల మందికి పైగా యువతకు సరికొత్తగా ఓటరుగా మారే అవకాశం లభించనుంది. జిల్లాలోని విద్యాసంస్థల గణాంకాలను పరిశీలిస్తే, 2023-24 పదో తరగతి విద్యార్థులు 22,500 మంది, ఇందులో బాలురు 10 వేల మంది, బాలికలు 12,500 మంది, మధ్యలో చదువు మానేసిన వారు (8, 9 తరగతులు), ఇతరులు 2,500 మంది మొత్తం 25,000 మంది ఉన్నట్లు అంచనా. 2023-24 విద్యాసంస్థల్లో పరీక్షలు రాసే సమయానికి 15 ఏళ్లు నిండిన విద్యార్థుల వయస్సు 2026 నాటికి 17 ఏళ్లకు చేరుకుంటుంది. ప్రస్తుతం ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం, డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతున్న వేలాది మంది విద్యార్థులు ఇప్పుడు 17 నుండి 18 ఏళ్ల వయస్సు గ్రూపులోకి వస్తున్నారు.

**17 ఏళ్లకే ఓటరుగా ముందస్తు దరఖాస్తు - కళాశాలల్లోనే ప్రత్యేక శిబిరాలు :**
17 ఏళ్లు నిండిన యువతీ యువకులు ఓటరుగా నమోదు చేసుకోవడానికి తమ వయస్సు, నివాస ధ్రువీకరణ పత్రాలను సమర్పించాల్సి ఉంటుంది. ఈ దరఖాస్తులను క్షేత్ర స్థాయిలో బీఎల్ఓలు పరిశీలిస్తారు. వారు ధ్రువపత్రాలను ఆన్‌లైన్, వ్యక్తిగతంగా పరిశీలించిన తర్వాత, అర్హులకు ఓటు హక్కు ఇవ్వాలా లేదా అనేది నిర్ణయిస్తారు. దరఖాస్తు ప్రక్రియ 17 ఏళ్లకే ప్రారంభమైనప్పటికీ, సదరు యువతకు 18 ఏళ్లు పూర్తిగా నిండిన తర్వాతే వారి పేర్లు తుది ఓటరు జాబితాలో ప్రచురితమవుతాయి. ఈ సరికొత్త విధానంపై అవగాహన పెంచడానికి జిల్లాలోని ప్రముఖ ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల్లోనే ప్రత్యేక నమోదు శిబిరాలను నిర్వహించేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఈ సులభతరమైన ముందస్తు దరఖాస్తు ప్రక్రియ వల్ల జిల్లాలో ఓటర్ల సంఖ్య పెరిగే అవకాశం కనిపిస్తోంది.

## నేటి పీజీఆర్ఎస్ రద్దు

కర్నూలు(సెంట్రల్): ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్)ను సోమవారం రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విషయాన్ని జిల్లా ప్రజలు గమనించి దూర ప్రాంతాల నుంచి కర్నూలుకు రావద్దని సూచించారు. మండల, డివిజన్ కార్యాలయాల్లోనూ పీజీఆర్ఎస్ నిర్వహించబోరని, ప్రజలు నుంచి వినతులు తీసుకుని రావొద్దని సూచించారు. జిల్లా అధికారులు, ఉద్యోగులు 'సర్' విధుల్లో ఉండటంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు.

## రేపు 'ఫ్యాప్టో' ధర్నా

కర్నూలు(సెంట్రల్): ఉపాధ్యాయ, ఉద్యోగ, పెన్షనర్, కార్మికుల సమస్యల పరిష్కారం కోసం 14న చేపట్టే ధర్నాను విజయవంతం చేయాలని ఫ్యాప్టో రాష్ట్ర కో చైర్మన్ ప్రకాశరావు, కర్నూలు జిల్లా చైర్మన్ ఎం.మధుసూధన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి భాస్కర్ పిలుపునిచ్చారు. ఆదివారం సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ..మంగళవారం ఉదయం 9 గంటలకు జిల్లా పరిషత్ నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీని ఉంటుందన్నారు. కలెక్టరేట్ ఎదుట శాంతియుతంగా ధర్నా చేస్తామని తెలిపారు. ధర్నాలో ఉద్యోగ, ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## సౌత్ జోన్ క్రికెట్ పోటీలకు పత్తికొండ విద్యార్థిని

పత్తికొండ రూరల్: వైజాగ్‌లో జూలై 15 వతేదీ నుంచి ప్రారంభం కానున్న సౌత్‌జోన్ పోటీలకు పత్తికొండ విద్యార్థిని ఎస్.ముబీనా ఎంపికయ్యారు. ఈనెల 5 నుంచి 11వరకు చిత్తూరు జిల్లాలో వాయల్‌పాడులో అండర్-19 అంతర్ జిల్లా క్రికెట్ టోర్నీలో కర్నూలు జిల్లా జట్టుకు ముబీనా ప్రాతినిధ్యం వహించారు. ఈపోటీల్లోనే ఆల్‌రౌండర్‌గానే కాకుండా, బౌలింగ్‌లో ఉత్తమ ప్రతిభతో 4 వికెట్లు తీశారు. గుంటూరులోని గౌరవయ్య కాలేజీలో ఇంటర్మీడియెట్ సెకండియర్ చదువుతూ అక్కడే శుభం అసోసియేషన్ తరఫున క్రికెట్‌లో శిక్షణ తీసుకున్నారు. పత్తికొండలో తోపుడుబండి వ్యాపారం చేసుకుంటున్న తల్లి ఎం.ఖాజాబీ చిన్నతనం నుంచి తన కూతురుకు క్రికెట్ పట్ల ఉన్న ఆసక్తిని గమనించి విద్యార్థినిని ప్రోత్సహించారు. తమ కూతురు ముబీనా వైజాగ్‌లో జరిగే సౌత్‌జోన్ క్రికెట్ పోటీల్లో ఆడనుండటంపై తల్లి ఆనందం వ్యక్తం చేశారు.

# నందీశ్వరునికి ప్రదో కాల వృషభార్చనశ్రీ

## మల్లికార్జున స్వామి కామాక్షితాయి దేవస్థానం, జొన్నవాడ క్షేత్రం,



**బుచ్చిరెడ్డిపాలెం పెన్ పవర్ జూలై 12 :** బహుళ త్రయోదశి సందర్భంగా ఆదివారం దేవస్థాన నందు కొలువై ఉన్న అధికార రాతి నందీశ్వరునికి ప్రదోష కాల వృషభార్చన ఆలయ అర్చకులు వేదపండితులు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం పాలకమండలి సభ్యులు కీలుకుప్ప శ్రీనివాసులు , తిరుమూరు అశోక్ రెడ్డి చైర్మన్ మరియు ధర్మకర్త మండల సభ్యులు అర్వభూమి వెంకట శ్రీనివాసులు రెడ్డి సహాయ కమీషనరు కార్యనిర్వహణాధికారి ఆలయ అర్చకులు, సిబ్బంది తదితరులు

## వేడుకగా వ్యవస్థాపక దినోత్సవం

**తిరుపతి సిటీ పెన్ పవర్ జూలై 12 :** శ్రీవేంకటేశ్వర వేదిక్ యూనివర్సిటీ 21వ వ్యవస్థాపన దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సుదర్శన సహిత శ్రీలక్ష్మీనారాయణ హోమం జరిపించారు. తామర పుష్పాలు, పవిత్ర ద్రవ్యాలతో విశేష పూజలు చేపట్టారు. అనంతరం సుమారు 400 మంది విద్యార్థులు వేదపారాయణం చేశారు. వీసీ రాణి సదాశివమూర్తి మాట్లాడుతూ వేదిక్ యూనివర్సిటీలో పట్టభద్రులైన 90 మంది విద్యార్థులకు దేశంలోని వివిధ వేద పాఠశాలలు, ప్రసిద్ధ దేవాలయాలలో ఉద్యోగ అవకాశాలు లభించాయని తెలిపారు. రెండు దశాబ్దాల్లో సుమారు 1,816 మంది యూజీ, 1,510 మంది పీజీ పట్టభద్రులు, 53 మంది పీహెచ్‌డీ పట్టాలు పొందారని వివరించారు.

## రామాపురం బీచ్‌లో డాక్టర్లు, ల్యాబ్ టెక్నీషియన్లకు శక్తి టీమ్ అవగాహన కార్యక్రమం



**చీరాల, పెన్ పవర్, జులై 12:** బాపట్ల జిల్లా రామాపురం బీచ్ సమీపంలోని సీబ్రీజ్ వద్ద సముద్ర స్నానానికి వచ్చిన గుంటూరులోని కృష్ణ హాస్పిటల్‌కు చెందిన డాక్టర్లు, ల్యాబ్ టెక్నీషియన్లకు చీరాల శక్తి టీమ్ సభ్యులు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. బాపట్ల జిల్లా ఎస్పీ ఐపీఎస్ బి. ఉమామహేశ్వర్ ఆదేశాల మేరకు, చీరాల సబ్ డివిజన్ డీఎస్పీ మహమ్మద్ మొయిన్ ఆధ్వర్యంలో శక్తి టీమ్ సభ్యులు కానిస్టేబుల్ కె. సుబ్బారావు, సీహెచ్. సునీత ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శక్తి యాప్ వినియోగం, అత్యవసర పరిస్థితుల్లో శక్తి యాప్ ద్వారా సహాయం పొందే విధానం, అత్యవసర హెల్ప్‌లైన్ నంబర్లు 112, 181, 1930, 1098 గురించి వివరించారు. అలాగే సైబర్ నేరాల పట్ల అప్రమత్తత, డ్రైవింగ్ లైసెన్స్ ప్రాముఖ్యత, మైనర్లతో వాహనాలు నడిపించడం వల్ల కలిగే పరిణామాలు, గంజాయి వంటి మాదకద్రవ్యాల దుష్పరిణామాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాల్గొన్న కృష్ణ హాస్పిటల్ డాక్టర్లు, ల్యాబ్ టెక్నీషియన్లు శక్తి టీమ్ సభ్యుల సేవలను అభినందిస్తూ, సమాజానికి ఉపయోగపడే ఇలాంటి అవగాహన కార్యక్రమాలు మరింత విస్తృతంగా నిర్వహించాలని కోరుతూ వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## విపి కుమార్ రెడ్డి మృతదేహానికి పూలమాలు వేసి ఘన నివాళులర్పించిన రాష్ట్ర వైఎస్ఆర్సిపి కార్యదర్శి కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి





**నాయుడుపేట, పెన్ పవర్, జూలై 12 :** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత నిబంధన కలిగిన కార్యకర్త వీపీ కుమార్ రెడ్డి శుక్రవారం నాడు కన్నుమూశారు గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన తిరుపతిలోని స్విమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు సమాచారం తెలుసుకున్న వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి రామిరెడ్డి సత్యనారాయణరెడ్డి శనివారం నాడు నాయుడుపేట పట్టణంలోని విపి కుమార్ రెడ్డి నివాసం చేరుకుని కుటుంబ సభ్యులను పరామర్శించించి మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

## మంత్రి ఆనం రామనారాయణరెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఆత్మకూరు టీడీపీ నేతలు



**ఆత్మకూరు పెన్ పవర్ జులై 12 :** విజయవాడ – తాడేపల్లిలో రాష్ట్ర దేవాదాయ ధర్మా దాయ మంత్రి అనం రామనారాయణరెడ్డి ని ఆత్మకూరు నియోజక వర్గానికి చెందిన టీడీపీ నాయకులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రికి పుష్పగుచ్ఛం అందజేసి, ఆయురారోగ్యాలతో ప్రజాసేవలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మంత్రి అనం రామనారాయణరెడ్డి నాయకులతో ఆత్మీయంగా మాట్లాడారు. ఆత్మకూరు నియోజకవర్గంలో పార్టీ సంస్థాగత బలోపేతం, ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి సమర్థవంతంగా తీసుకెళ్లేందుకు పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేయాలని సూచించినట్లు నాయకులు తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో వివరించాలని మంత్రి పిలుపునిచ్చినట్లు పేర్కొన్నారు. ఆత్మకూరు నియోజకవర్గ అభివృద్ధి, పార్టీ బలోపేతం కోసం తాము నిరంతరం కృషి చేస్తామని టీడీపీ నాయకులు ఈ సందర్భంగా తెలిపారు. మంత్రి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజల నుంచి విశేష ఆదరణ లభిస్తోందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మండల టీడీపీ అధ్యక్షుడు సుంకర పెంచల చౌదరి, మండల ప్రధాన కార్యదర్శి తూమాటి శశిధర్ రెడ్డి, టీడీపీ సీనియర్ నాయకులు కేతా విజయభాస్కర్ రెడ్డి, మండల పరిషత్ అధ్యక్షుడు (ఎంపీపీ) కేతా వేణుగోపాల్ రెడ్డి, మండల యూనిట్ ఇన్‌చార్జి కొండ్రెడ్డి రమణారెడ్డి, క్లస్టర్ కో-కన్వీనర్ చంద్ర మల్లికార్జున నాయుడు, నామినేని పెంచల నాయుడు, భాస్కర్ నాయుడు, చల్లా మాల్యాద్రి తదితరులు పాల్గొని మంత్రి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## వైఎస్సార్ హయాంలో భజంత్రీల నియామకం

మహానంది: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఉన్నప్పుడు వేలాది మంది భజంత్రీలను ఆలయాల్లో నియమించారని టీటీడీ ఆస్థాన విద్వాంసకులు, పద్మశ్రీ డాక్టర్ యల్లా వెంకటేశ్వరరావు తెలిపారు. ఆదివారం ఆయన మహానందీశ్వర స్వామిని దర్శించుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ధర్మోరక్షిత రక్షితః అంటూ ధర్మాన్ని మనం రక్షిస్తే మనల్ని ధర్మమే రక్షిస్తుందన్నారు. కళాకారులు సౌభాగ్యంగా ఉంటే రాష్ట్రం సౌభాగ్యంగా ఉంటుందన్నారు. దేవాయాలను అభివృద్ధి చేయడంతో పాటు యువతను సంగీతం, సాహిత్యం వైపు దృష్టి సారించేలా చర్యలు తీసుకోవాలన్నారు.

## డాక్టర్ వి.పి.కుమార్ రెడ్డికి నివాళులర్పించిన తానంకి నానాజీ



**నాయుడుపేట, పెన్ పవర్, జూలై 12 :** ప్రముఖ సీనియర్ రాజకీయ నాయకులు,మాజీ ఎన్డీసీసీబీ డైరెక్టర్ డాక్టర్ వి పి కుమార్ రెడ్డికి పెంచలకోన దేవస్థానం మాజీ చైర్మన్ తానంకి నానాజీ నివాళులర్పించారు.వి పి కుమార్ రెడ్డి కన్నుమూసిన సమాచారం తెలుసుకున్న తానంకి నానాజీ నాయుడుపేట పట్టణంలోని కుమార్ రెడ్డి నివాసానికి చేరుకుని ఆయన పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుమార్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ఆకాంక్షించారు. అలాగే ఆయన వెంట ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులు హాస్పిటల్ కమిటీ మాజీ చైర్మన్ కందల కృష్ణారెడ్డి, టిడిపి పట్టణ ప్రధాన కార్యదర్శి అవధానం సుధీర్, తిరుపతి పార్లమెంటు తెలుగు మహిళా ఉపాధ్యక్షురాలు చిందేటి సుజాత తదితరులు కుమార్ రెడ్డి పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# ఉద్యోగ,ఉపాధ్యాయ,కార్మిక పెన్షనర్ల సమస్యలను పరిష్కరించాలి

## ఫ్యాప్టో,ఉపాధ్యాయ సంఘాల నాయకులు



**నాయుడుపేట,పెన్ పవర్, జూలై 12 :** ఉద్యోగ,ఉపాధ్యాయ,కార్మిక, పెన్షనర్ల అపరిష్కృత సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఫ్యాప్టో ఉపాధ్యాయ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం నాయుడుపేట పట్టణంలోని టంగుటూరి ప్రకాశం పంతులు పాఠశాలలో ఈనెల 14న తిరుపతిలో జరగనున్న ధర్నా సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఫ్యాప్టో,ఉపాధ్యాయ సంఘాల నాయకులు మాట్లాడుతూ 12వ పిఆర్సి ని వెంటనే అమలు చేయడం తోపాటు 30 శాతం మధ్యంతర మృతిని ప్రకటించాలని కోరారు. అలాగే పెండింగ్ డి ఏ లను విడుదల చేయాలని, ఇన్ సర్వీస్ టీచర్లకు విద్యా హక్కు సవరణ చేసి టెట్ ను రద్దు చేయాలని అన్నారు. న్యాయమైన డిమాండ్ల కోసం ఈ నెల 14వ తేదీన తిరుపతి జిల్లా కేంద్రంలో జరుగునున్న ర్యాలీ ఫిటింగ్ కార్యక్రమంలో ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్లు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బి టి ఏ నాయకులు రఘునాథ్ చక్రవర్తి, పేర్నాటి రామకృష్ణ , ఫ్యాప్టో జనరల్ సెక్రెటరీ డక్కిలి సిద్దయ్య, ఏపీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ బాలసుబ్రమణ్యం,వేణు, మురళి, మోషే, అంకయ్య, రవీంద్ర, ఏపీటీఎఫ్ 1938 నాయకులు కేఎల్ఎన్ రాజు, బి టి ఏ నాయకులు సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించకపోతే ముట్టడిస్తాం



**పెన్ పవర్,ప్యాపిలి:** రాష్ట్ర పిలుపులో భాగంగా సీఐటీయూ, కేవీపీఎస్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని జలదుర్గం గ్రామంలో ఆదివారం ప్రజల సమస్యలపై సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ మండల ప్రధాన కార్యదర్శి ఎస్.ఏ. చిన్న రహిమాన్, కేవీపీఎస్ నాయకుడు రాజ్‌కుమార్ మాట్లాడుతూ గ్రామంలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని, డ్రైనేజీలు శుభ్రం చేయకపోవడంతో దుర్వాసన, దోమలు, ఈగల బెడద పెరిగి ప్రజలు జ్వరాలు, కీళ్ల నొప్పులతో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. పాఠశాలల్లో విద్యార్థులకు తాగునీటి సౌకర్యం లేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని, గ్రామంలోని స్మశాన వాటికలకు ప్రహరీ గోడ, బోరు సౌకర్యం లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. గ్రామంలో దళితులకు దేవాలయ ప్రవేశం లేకపోవడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని విమర్శించారు. గ్రామ ప్రజల సమస్యలను అధికారులు వెంటనే పరిష్కరించాలని, లేకపోతే ప్రజలను ఐక్యం చేసి ప్రభుత్వ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ సహాయ కార్యదర్శి పద్మశాలి శ్రీనివాసులు, వడ్డే శ్రీనివాసులు, ఉసేన్, రాసిపోగుల మధు, రాసిపోగుల శివ, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

## వేటపాలెం గ్రామపంచాయతీలో ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని తనిఖీ చేసిన చీరాల ఆర్డీఓ



**వేటపాలెం, పెన్ పవర్, జూలై 12:** వేటపాలెం గ్రామపంచాయతీలో కొనసాగుతున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (యస్ ఐ ఆర్) కార్యక్రమాన్ని చీరాల ఆర్డీఓ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఓటరు నమోదు, వివరాల సవరణ, సంబంధిత రికార్డుల నిర్వహణ తదితర అంశాలను పరిశీలించి, అధికారులు, సిబ్బందికి అవసరమైన సూచనలు చేశారు. కార్యక్రమాన్ని వేగవంతంగా, పారదర్శకంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ తనిఖీ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు నాసిక వీరభద్రయ్య, వేటపాలెం మండల టీడీపీ అధ్యక్షులు గుత్తి సీతారామాంజనేయులు, వేటపాలెం గ్రామ పార్టీ అధ్యక్షులు పోతురాజు, పాపాయిపాలెం గ్రామ పార్టీ అధ్యక్షులు పులి వెంకటనారాయణ, పందేళ్లపల్లి రైతు సంఘం అధ్యక్షులు పోలకం చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## తడ మండల పరిషత్ పరిపాలనాధికారి మురళీకృష్ణ కన్నుమూత



**సూళ్లూరుపేట, పెన్ పవర్, జూలై 12 :** తడ మండల పరిషత్ పరిపాలన అధికారి మురళీకృష్ణ ఆదివారం తెల్లవారుజామున కన్నుమూశారు. ఆయన గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ చెన్నైలోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ కన్నుమూశారు.మురళీకృష్ణ సూళ్లూరుపేట ఎంపీడీవోగా, ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ పరిపాలన అధికారుల సంఘం నెల్లూరు జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శిగా విశేష సేవలు అందించి జిల్లా అధికారులు, సహ ఉద్యోగుల మన్ననలను అందుకున్నారు. మురళీకృష్ణ కన్నుమూసిన సమాచారం తెలుసుకున్న సహ ఉద్యోగులు, పలువురు అధికారులు సంతాపం తెలియజేస్తూ, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు.

## చీరాల నియోజకవర్గంలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ప్రక్రియను పరిశీలించిన కరణం వెంకటేష్ బాబు



**చీరాల, పెన్ పవర్, జులై 12:** చీరాల నియోజకవర్గ పరిధిలో కొనసాగుతున్న ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ (ఎస్.ఐ.ఆర్) ఓటర్ల వెరిఫికేషన్ ప్రక్రియను వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ చీరాల నియోజకవర్గ ఇంచార్జ్ కరణం వెంకటేష్ బాబు పలు గ్రామ, వార్డు సచివాలయాలను సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా వెరిఫికేషన్ ప్రక్రియను పరిశీలించిన ఆయన, ఓటర్ల వివరాల నమోదు మరియు ధృవీకరణ ప్రక్రియ పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలని సంబంధిత అధికారులకు సూచించారు. అర్హులైన ప్రతి ఓటరు వివరాలు ఎలాంటి పొరపాట్లు లేకుండా నమోదు అయ్యేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కరణం వెంకటేష్ బాబు వెంట పార్టీకి చెందిన వివిధ హోదాల్లో ఉన్న నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు మరియు ఇతరులు పాల్గొన్నారు.

## శ్రీవారి అక్టోబర్ నెల దర్శన కోటా విడుదల

తిరుమల: అక్టోబర్ నెలకు సంబంధించి వివిధ దర్శనాలు, గదుల కోటాల వివరాలను టీటీడీ ఆదివారం విడుదల చేసింది. ఇందులో తిరుమల శ్రీవారి ఆర్జిత సేవా టికెట్లకు సంబంధించిన కోటాను జూలై 18న ఉదయం 10 గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది. ఈ సేవా టికెట్లు ఎలక్ట్రానిక్ డిప్ కోసం 20 ఉదయం 10 గంటల వరకు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చు. టికెట్లు పొందిన వారు 20 నుంచి 22వ తేదీ మధ్యాహ్నం 12 గంటల లోపు సొమ్ము చెల్లించిన వారికి టికెట్లు మంజూరవుతాయి. కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవ టికెట్లు, వర్చువల్ సేవలు, వాటి దర్శన స్లాట్లకు సంబంధించిన కోటాను 21న మధ్యాహ్నం 3 గంటలకు, 23న అంగ ప్రదక్షిణ టోకెన్లు, శ్రీవాణి ట్రస్టు దర్శన టికెట్లు విడుదల చేస్తారు. వృద్ధులు, దివ్యాంగుల దర్శన కోటా, వయోవృద్ధులు, దివ్యాంగులు, దీర్ఘకాలిక వ్యాధులున్నవారు శ్రీవారిని దర్శించుకునేందుకు వీలుగా 23న ఉచిత ప్రత్యేక దర్శన కోటాను టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది. ఇక 24న ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్ల కోటా, తిరుమల, తిరుపతిలలో గదుల కోటా విడుదల చేస్తుంది.

# జాతీయ గీతమే ముందు ..కేంద్రం గైడ్ లైన్స్ !

**హైదరాబాద్ పెన్ పవర్:** జాతీయ గీతం మనకు ఉంది రాష్ట్ర గీతం కూడా ఉంటుంది. అయితే ఈ రెండింటిలో ఏది ముందు అన్న చర్చ వస్తోంది. దానికి కొన్ని రాష్ట్రాలలో అనుసరించే విధానం బట్టి. ముఖ్యంగా తమిళనాడు విషయం తీసుకుంటే వారు అసెంబ్లీ సమావేశాలలో అయినా ప్రభుత్వ అధికార కార్యక్రమాలలో అయినా ముందు రాష్ట్ర గీతం ఆలపించిన మీదటనే జాతీయ గీతం అని అమలు చేస్తున్నారు. డీఎంకే అధికారంలో ఉన్నపుడు ఈ విధంగానే చేస్తే వరసగా రెండు బడ్జెట్ సెషన్లను ఆనాడు గవర్నర్ గా ఉన్న రవి బాయ్ కాట్ చేసి వెళ్ళిన సందర్భం ఉంది. ఇక విజయ్ సీఎం అయిన తరువాత ప్రమాణం సందర్భంగా జాతీయ గీతం ముందు ఆలపించారు. తరువాత రాష్ట్ర గీతం ఆలపించారు. దాంతో దాని మీద విపక్షాలు విమర్శలు గుప్పించాయి. అయితే ఏది ముందు ఏది తరువాత అన్న దాని మీద ఫలనాదే తప్పనిసరి అని గైడ్ లైన్స్ లేకపోవడం వల్లనే ఈ పరిస్థితి ఉత్పన్నం అవుతోంది అని అంటున్నారు. ఈ క్రమంలో కేంద్రం మార్గదర్శకాలు తాజాగా విడుదల చేసింది.

**ఇది తప్పనిసరి అంటూ :**

ఇక దేశంలోని రాష్ట్రాలు ప్రభుత్వ కార్యక్రమాలలో గీతాల ఆలాపన క్రమాన్ని కేంద్రం సూచించింది. ముందు జాతీయ గీతంగా జనగణమన ఆలపించాలని ఆ తరువాత జాతీయ గేయం అయిన వందేమాతరం ఆలపించాలని రాష్ట్ర గీతం ఆ తరువాత వరసలో ఉండాలని దిశానిర్దేశం చేస్తూ కేంద్ర హోం మంత్రిత్వ శాఖ స్పష్టమైన మార్గదర్శకాలను జారీ చేసింది. వాటిని కేంద్రం హోం మంత్రిత్వ శాఖ దేశంలోని వివిధ రాష్ట్రాలకు కేంద్ర పాలిత ప్రాంతాలకు కూడిన పంపించింది. ప్రతీ అధికార కార్యక్రమాలలో జాతీయ చిహ్నాలు వాటి గౌరవాన్ని కాపాడడం ఏకరూపతను పాటించడం కొసం ఈ నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని కోరింది. ఈ ఉత్తర్వులలో ఇప్పటికే ఉన్న ఆదేశాలని కూడా మరోసారి రిపీట్ చేస్తూ తాజాగా గైడ్ లైన్స్ విడుదల చేసింది.

**నిబంధనలు ఈ విధంగానే :**

ఇక జాతీయ గీతం ఆలపించే సందర్భంలో ప్రేక్షకులు తప్పనిసరిగా లేచి నిలబడి అటెన్షన్ లో ఉండాలని పేర్కొంది. అదే న్యూస్ రీల్స్ లేదా డాక్యుమెంట్ల ప్రదర్శన సమయంలో జాతీయ గీతం వస్తే అపుడు నిలబడాల్సిన అవసరం లేదని కానీ నిశ్శబ్దం పాటించాలని సూచించింది. ఇది ఎప్పటి నుంచో నిబంధనలుగా ఉన్నా కూడా మరో మారు గుర్తు చేస్తూ గైడ్ లైన్స్ ని తాజాగా పేర్కొంటున్నట్లుగా కేంద్ర హోం శాఖ వెల్లడించింది.

ఇక ఈ గైడ్ లైన్స్ ప్రకారం తప్పనిసరిగా ముందు రాష్ట్రగీతం కూడా ఆలపించాల్సి వస్తే అపుడు వందేమాతరం ఆలపించాలని జనగణమన కూడా పూర్తిగా ఆలపించాలని ఈ రెండూ అయ్యాకనే రాష్ట్ర గీతం ఆలపించాలని పేర్కొంది. జాతీయ గౌరవాన్ని కాపాడడానికే ఈ కచ్చితమైన నిబంధలను అని కేంద్ర హోం శాఖ స్పష్టం చేసింది. ఇదిలా ఉంటే బంకించంద్ర ఛటర్జీ రచించిన వందేమాతరం జాతీయ గేయం హోదాను కలిగి ఉండగా, రవీంద్రనాథ్ ఠాగూర్ రచించిన జనగణమన జాతీయ గీతంగా గుర్తింపు పొందింది.

03
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
కోర్టు పబ్లికేషన్ యాడ్స్
కేవలం
యాడ్ 500/-
'పో. 12 సెం.మీ, వె. 8 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

# ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయాలు.. అమరావతి రైతులకు గుడ్ న్యూస్




**హైదరాబాద్ పెన్ పవర్:** ఆంధ్ర ప్రభుత్వం పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. ల్యాండ్ పూలింగ్ రైతులకు వ్యవసాయ రుణాల మాఫీ అమలు చేయాలని నిర్ణయించింది. గుంటూరు, పల్నాడు జిల్లాల పరిధిలోని గ్రామాల్లో డెట్ వేవర్ స్కీమ్‌కు ఆమోదంతెలుపుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఏపీ సీఆర్డీఏ కమిషనర్‌కు రుణమాఫీ అమలు అధికారాలు మంజూరు చేసింది. 2026 జనవరి 6 నాటికి ఉన్న వ్యవసాయ రుణాలకు రుణ మాఫీ వర్తించనుంది. అమరావతి రైతులకు మరింత ఆర్థిక భరోసా కల్పించాలన్న ఉద్దేశ్యంలో ఏపీ ప్రభుత్వం ఈ కీలక నిర్ణయం తీసుకుంది.

**రెండోదశ ల్యాండ్ పూలింగ్ లో...**

అమరావతిలో రెండోదశ ల్యాండ్ పూలింగ్ రైతులకు యాన్యుటీ పెంపుదలకు కూడా ఏపీ ప్రభుత్వం మరో ముఖ్యమైన నిర్ణయం తీసుకుంది. మెట్ట, జరీబు భూములకు పది వేల రూపాయల చొప్పున యాన్యుటీ పెంచాలని నిర్ణయించింది. మెట్ట భూములు ఎకరాకు ముప్ఫయి వేల రూపాయల నుంచి నలభై వేల రూపాయలకు పెంచింది. జరీబు భూములు ఎకరాకు యాభై వేల రూపాయల నుంచి అరవై వేల రూపాయలకు పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీంతో అమరావతి కోసం స్వచ్ఛందంగా భూములిచ్చిన రైతులకు ప్రభుత్వం భరోసా కల్పించినట్లయింది. ప్రభుత్వం నిర్ణయం పట్ల రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ నిర్ణయంతో రాజధానిలో అమరావతి నిర్మాణం కోసం ల్యాండ్ పూలింగ్ కింద భూమి ఇచ్చిన రైతులకు ఊరట కల్పించినట్లయింది. 2024 జూన్ 12 తర్వాత ఒప్పందం చేసుకున్న రైతులకు మాత్రమే ఇది వర్తించనుంది

**భారీ ఊరట కల్పించడంతో...**

పదేళ్లపాటు యాన్యుటీ చెల్లింపులు జరుగుతాయని చెప్పింది. సీఆర్డీఏ ల్యాండ్ పూలింగ్ స్కీమ్ నిబంధనల్లో సవరణలు చేస్తూ ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పట్టణ మౌలిక వసతుల అభివృద్ధి కోసం రూ.1,122.86 కోట్ల ప్రాజెక్టులకు ఆమోదం తెలిపింది. మున్సిపల్ బాండ్ల ద్వారా రూ.1,010.58 కోట్లు సమీకరించనున్న కూటమి ప్రభుత్వంప్రభుత్వ గ్యారంటీ లేకుండానే బాండ్ జారీ ప్రక్రియను చేపట్టనుంది. ఏపీ సీఆర్‌డీఏ ప్రాజెక్టు నిర్వాసిత కుటుంబాలకు ప్రభుత్వం ఊరట కల్పించింది. ట్రంక్ రోడ్ల నిర్మాణంలో నివాసాలు కోల్పోయిన వారికి జీవన భృతి రూ.5 వేలు నుంచి రూ.10 వేలకు పెంచింది. 12 నెలలపాటు నెలకు రూ.10 వేలు చొప్పున జీవన భృతి కల్పించాలని నిర్ణయించింది. ఇంటి అద్దెతో కలిపి జీవన భృతి చెల్లింపునకు ఆమోదం తెలిపింది.

# పథకం అందాలంటే చేయాల్సిన పనులివే..లేకుంటే రావు

**హైదరాబాద్ పెన్ పవర్:** తల్లికి వందనం పథకం కింద అర్హత పై ఏపీ ప్రభుత్వం కొత్త నిబంధనలను విధించింది. పథకం పూర్తి పారదర్శకంగా ఉండాలని ప్రభుత్వం అధికారులను ఆదేశించింది. తల్లికి వందనం పథకం కింద ప్రతి తల్లి ఖాతాలో ప్రభుత్వం ఒక విద్యార్థికి పదిహేను వేల రూపాయలను జమ చేస్తుంది. అందులో పాఠశాల నిర్వహణకు రెండు వేల రూపాయలు మినహాయించుకుంటుంది. అయితే తాజాగా విడుదలయిన నిబంధనల మేరకు తల్లికి వందనం పథకం కింద అర్హుల జాబితాను వార్డు సచివాలయాల్లో ప్రచురించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.

**డబ్బులు పడాలంటే...**

ప్రతి తల్లి బ్యాంకు ఖాతాకు ఆధార్ తో లింకు అవ్వడం తప్పనిసరి. అలాగే కేవైసీని కూడా సమర్పించాల్సి ఉంటుంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తల్లికి వందనం పథకం అమలుకు అర్హుల జాబితాను పూర్తి పారదర్శకంగా రూపొందించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. డబ్బులు రావాలంటే తప్పనిసరిగా తల్లి బ్యాంక్ ఖాతాకు ఆధార్ లింక్ అయి ఉండాలి. చీూజ× (ూఖుఎస్త్రుఖ్ఞుతీ ూవవఎఅఅస్త్ర) పూర్తయి ఉండాలి. ఖ్జ వివరాలు అప్ డేట్ చేసి ఉండాలి. అర్హుల జాబితా త్వరలో గ్రామ, వార్డు సచివాలయాల్లో ప్రదర్శిస్తారు. ఏదైనా అభ్యంతరాలుంటే ప్రభుత్వానికి తెలియజేయవచ్చని, అర్హులందరికీ తల్లికి వందనం నిధులు జమ అవుతాయని చెప్పింది.

**ఆందోళన చెందవద్దు...**

తల్లికి వందనం నిధుల విషయంలో ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ఒక కుటుంబంలో ఎంత మంది విద్యార్థులున్నప్పటికీ అందరికీ అందచేస్తామని చెప్పారు. ప్రతి తల్లి ఖాతాలో త్వరలోనే నగదును జమ చేస్తామని ప్రభుత్వం స్పష్టం చేసింది. పథకం విషయంలో జరుగుతున్న ప్రచారంపై ఎవరూ నమ్మవద్దని, తమ ప్రభుత్వం అర్హులందరికీ పథకాన్ని వర్తింపచేయాలన్నదే తమ ఉద్దేశ్యమని, అందుకే నిబంధనలను కఠినతరం చేయాలని నిర్ణయించామని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. ప్రజల నుంచి పన్నుల రూపంలో వసూలు చేసే ప్రతి పైసాకు న్యాయం జరగాలన్నదే తమ ఉద్దేశ్యమని అధికారులు తెలిపారు.

# బొత్స మేనల్లుడు ఎంపీనా లేక ఎమ్మెల్యేగానా ?



**హైదరాబాద్ పెన్ పవర్:** విజయనగరం వైసీపీ జిల్లా అధ్యక్షుడిగా జిల్లా పరిషత్తు చైర్మన్ గా ఉన్న వైసీపీ సీనియర్ నేత బొత్స సత్యనారాయణ మేనల్లుడు మజ్జి శ్రీనివాసరావు అలియాస్ చిన్న శ్రీను వచ్చే ఎన్నికల్లో ఎంపీగానా లేక ఎమ్మెల్యేగానా దేనికి పోటీ చేస్తారు అన్న చర్చ సాగుతోంది. ఎందుకంటే ఆయన రాజకీయ క్షేత్రం పూర్తిగా విజయనగరం జిల్లాగానే ఉంది. ఆయన జిల్లా అధ్యక్షుడిగా కీలక బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఆయనకు అక్కడే పట్టు ఉంది. అయితే విశాఖ జిల్లా భీమునిపట్నం అసెంబ్లీ ఇంచార్జిగా ఆయనకు వైసీపీ అధినాయకత్వం బాధ్యతలు అప్పగించింది. దాంతో ఆయన ఈ బాధ్యతను కూడా మోస్తున్నారు. అయితే ఆయన తగినంత సమయం భీమిలీలో వైసీపీని అభివృద్ధి చేసేందుకు ఇవ్వలేకపోతున్నారు అన్నది విమర్శగా ఉంది.

**అసలే కంచుకోటగా :**

ఇక భీమిలీ అన్నది సామాన్యమైన సీటు కాదు. ఇది టీడీపీకి కంచుకోటగా ఉంది. 1983 నుంచి ఇప్పటికి పది సార్లు అసెంబ్లీకి ఎన్నికలు జరిగితే మూడు సార్లు తప్ప మిగిలిన అన్ని సార్లూ టీడీపీ గెలిచింది. భీమిలీ నియోజకవర్గంలో కాపు సామాజిక వర్గం నిర్ణయాత్మక శక్తిగా ఉంటుంది. అలాగే బీసీలు అధికం. మత్స్యకారులు యాదవులు నాగవంశీకులు ఇలా అనేక సామాజిక వర్గాలు భీమిలో రాజకీయాల్లో ప్రభావితం చేస్తాయి. చిన్న శ్రీను కాపు సామాజిక వర్గానికి చెందిన వారు కావడం, భీమిలీ అసెంబ్లీలో కొంత భాగం విజయనగరం అసెంబ్లీ సీటుని ఆనుకుని ఉండడంతో ఆయనకు ఈ బాధ్యతకు అప్పగించారు అని అంటున్నారు. మాజీ మంత్రి అవంతి శ్రీనివాస్ వైసీపీకి రాజీనామా చేసిన తరువాత వైసీపీ ఈ నిర్ణయం తీసుకుంది. అయితే భీమిలీ వైసీపీకి చిన్న శ్రీను చుట్టపు చూపుగా వస్తున్నారు అన్న విమర్శలు సొంత పార్టీ నుంచే ఉన్నాయని అంటున్నారు.

**వర్గ పోరుతో పార్టీ :**

ఇక స్థానికులకే వైసీపీ ఇంచార్జి బాధ్యతలు అప్పగించాలని వైసీపీలో డిమాండ్ ఉంది. గతంలో కూడా అవంతికి బాధ్యతలు అప్పగించి సీటు ఇచ్చారు. ఆయన తీరా గెలిచిన తరువాత తన సొంత వర్గానికే మేలు చేశారు అని వైసీపీలో మొదటి నుంచి ఉంటున్న వారికి అన్యాయం జరిగింది అని గుర్తు చేస్తున్నారు. ఇక వర్గ పోరు అధికం అయి 2024 లో ఘోరంగా వైసీపీ ఓటమి పాలు అయింది అని అంటున్నారు. ఇపుడు కూడా స్థానికేతరుడిగా చిన్న శ్రీనుని వైసీపీ వర్గాలు అంటున్నాయి. దాంతో టీడీపీకి బలమైన కంచుకోటలో వైసీపీ మరింతగా ఇబ్బందులు పడుతోంది తప్ప ఎత్తిగిల్లలేకపోతోంది అని అంటున్నారు.

**ఎంపీగానే చాన్స్ :**

చిన్న శ్రీనుకి వచ్చే ఎన్నికల్లో విజయనగరం నుంచి ఎంపీగా పోటీ చేసే అవకాశం ఇస్తారు అని కూడా అంటున్నారు. ఎన్నికల సమయానికి సరైన నాయకుడికే టికెట్ దక్కుతుందని ఒక వైపు ప్రచారం సాగుతోంది. అయితే విశాఖ జిల్లాలో కూడా బొత్స హవా

సాగుతున్న నేపథ్యంలో చిన్న శ్రీను భీమిలీ నుంచి ఎమ్మెల్యేగానే పోటీకి దిగుతారు అని అంటున్నారు. ఒకవేళ ఆయనకు ఆ ఉద్దేశం ఉంటే ఇప్పటి నుంచే పార్టీని పటిష్టం చేయాలని విజయనగరం జిల్లా రాజకీయాలను వదిలేసి పూర్తి కాలం వెచ్చించాలని పార్టీ నేతలు కోరుతున్నారు. అలా కాకుండా రెండు చోట్లా ఉంటే కనుక అది వైసీపీకే ఇబ్బంది అవుతుందని అంటున్నారు.

# బాంకీపూర్ ఉప ఎన్నిక : నితీన్ నబీన్ ఎం ప్రశాంత్ కిషోర్.. ఇద్దరి సత్తాకు అతిపెద్ద పరీక్ష





**హైదరాబాద్ పెన్ పవర్:** బీజేపీ జాతీయ అధ్యక్ష్యుడు నితీన్ నబీన్ సొంత నియోజకవర్గం బాంకీపూర్ ఉప ఎన్నిక ఉత్కంఠ రేపుతోంది. ఐదుసార్లు ఎమ్మెల్యేగా నితీన్ నబీన్ ప్రాతినిధ్యం వహించిన ఈ నియోజకవర్గానికి ఈ నెల 30న ఉప ఎన్నిక జరుగుతోంది. నితిన్ నబీన్ రాజ్యసభకు ఎన్నిక కావడంతో ఇక్కడ ఉప ఎన్నిక అనివార్యమైంది. ఈ స్థానం నుంచి జన సురాజ్ పార్టీ అభ్యర్థిగా ప్రముఖ ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్(పీకే) పోటీకి దిగడంతో రాజకీయంగా ఆసక్తి రేపుతోంది. అయితే పీకే రంగంలోకి దిగిన తర్వాత బీజేపీ తన అభ్యర్థిని మార్చివేడయడమే హాట్ టాపిక్ అవుతోంది. ఈ పరిణామాన్ని తనకు అనుకూలంగా మార్చుకున్న ప్రశాంత్ కిషోర్ బీజేపీ తనకు భయపడిందని చెప్పుకోవడంపై విస్తృత చర్చ జరుగుతోంది. దేశంలో ఎక్కడా లేని విధంగా బీజేపీ తొలిసారిగా అభ్యర్థిని మార్చిందంటూ ప్రశాంత్ కిషోర్ చెబుతున్నారు. అయితే ఇందులో వాస్తవం లేదని బీజేపీ కొట్టిపడేస్తోంది. బాంకీపూర్ ఉప ఎన్నికకు బీజేపీ అభ్యర్థిగా తొలుత అభిషేక్ కుమార్ అనే నేతకు టికెట్ ఇచ్చారు. అయితే కుటుంబ వివాదాలు, ఇతర విమర్శలతో అభిషేక్ ను తప్పించి ఆయన స్థానంలో నీరజ్ కుమార్ సిన్హాకు టికెట్ ఇచ్చింది. అయితే ఈ పరిణామాన్ని అనుకూలంగా మార్చుకున్న ప్రశాంత్ కిషోర్ తనను తట్టుకోలేక బీజేపీ అభ్యర్థిని మార్చిందని ప్రచారం చేసుకోవడం ఆసక్తికర చర్చగా దారి తీసింది. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఒక్కచోట గెలవని జనసురాజ్ పార్టీ అధినేత ఎలాగైనా అసెంబ్లీలో అడుగు పెట్టాలనే లక్ష్యంతో ఈ ఉప ఎన్నికల బరిలో దిగారు. దీంతో రాజకీయం ఒక్కసారిగా వేడెక్కింది. బీజేపీ కంచుకోటగా భావించే ఈ నియోజకవర్గం ప్రస్తుతం రాజకీయ ఉత్కంఠకు కేంద్ర బిందువుగా మారింది.

ఒకవైపు నితీన్ నబీన్, మరోవైపు ప్రశాంత్ కిషోర్ ఉండటంతో ఈ ఎన్నిక దేశవ్యాప్తంగా ఆకర్షిస్తోంది. బాంకీపూర్ నుంచి ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన నితీన్ నబీన్ ఉప ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థిని గెలిపించుకోవడం ఆయన ప్రతిష్టకు పరీక్షగా చెబుతున్నారు. బీజేపీ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత సొంత నియోజకవర్గంలో గెలిచి తన సత్తా నిరూపించుకోవాల్సివుందని అంటున్నారు. మరోవైపు బీజేపీ ముఖ్యమంత్రి సమ్రాట్ చౌదరికి కూడా ఈ ఎన్నిక ఒక సవాల్ గా చెబుతున్నారు. ఇదే సమయంలో జనసురాజ్ పార్టీ అధినేత ప్రశాంత్ కిషోర్ రాజకీయ భవిష్యత్తుగా ఈ ఎన్నిక మరో అవకాశంగా వ్యాఖ్యానిస్తున్నారు.ఇలా దేశవ్యాప్తంగా పేరున్న ముగ్గురు నేతలకు బాంకీపూర్ ఉప ఎన్నిక విషమ పరీక్షగా నిలవడమే హాట్ టాపిక్ అవుతోంది. బీజేపీ అభ్యర్థిని మార్చడమే కాకుండా ప్రభుత్వంపై ప్రజల్లో అసంతృప్తి ఉందని ప్రశాంత్ కిషోర్ ప్రచారం చేస్తున్నారు. ఈ ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలని ఆయన తన శక్తియుక్తులు అన్నీ ప్రయోగిస్తున్నారు. దేశంలో పలు రాష్ట్రాల్లో ముఖ్యమంత్రులను గెలిపించానని చెప్పుకున్న ప్రశాంత్ కిషోర్ సొంత రాష్ట్రంలో చతికిల పడటంపై గతంలో తీవ్ర విమర్శలు ఎదుర్కొన్నారు. సంస్థాగత బలం లేక ఆ ఎన్నికల్లో ఓడిపోయారని సరిపెట్టుకున్నా, ఇప్పుడు ఒక అసెంబ్లీ నియోజకవర్గానికి జరుగుతున్న ఉప ఎన్నికల్లో నెగ్గలేకపోతే ఆయన వృత్తి జీవితం కూడా ఒడిదుడుకులు ఎదుర్కొనే అవకాశం ఉందని పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు. దీంతో బాంకీపూర్ ఉప ఎన్నిక ప్రముఖ నేతలకు టెన్షన్ గా మారిందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

# డబ్బు గుంజేందుకే నా పరువు తీశారు: పంజాబ్ కింగ్స్ ప్లేయర్

## తప్పుడు ఎఫ్ఐఆర్‌తో తనను బ్లాక్‌మెయిల్ చేశారన్న శశాంక్ సింగ్

## డబ్బు గుంజడానికే పరువు తీసే కుట్ర జరిగిందని ఆరోపణ

## పనిలో పెట్టుకున్న వ్యక్తికి 9 కేసుల నేర చరిత్ర ఉందని వెల్లడి

## మా వాదన వినకుండానే కేసు నమోదు చేశారంటూ ఆవేదన




**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ ఫ్రాంచైజీ పంజాబ్ కింగ్స్ క్రికెటర్ శశాంక్ సింగ్ తనపై, తన కుటుంబంపై ఇటీవల నమోదైన కేసుపై తాజాగా స్పందించాడు. సెలబ్రిటీగా తనకున్న పేరును దెబ్బతీసి, డబ్బు గుంజేందుకే ఓ వ్యక్తి తప్పుడు ఎఫ్ఐఆర్ నమోదు చేశారని సంచలన ఆరోపణలు చేశాడు. తనపై దాడి జరిగిందంటూ ఓ వంట మనిషి పెట్టిన కేసు పూర్తిగా కట్టుకథ అని, ఇది పరువు తీసి డబ్బు రాబట్టేందుకు పన్నిన కుట్ర అని సోషల్ మీడియాలో ఒక సుదీర్ఘ పోస్ట్ ద్వారా వివరించాడు.గత నెలలో భోపాల్‌లోని తమ నివాసంలో పనిచేసే వంట మనిషిపై దాడి చేసి, ఫోన్ లాక్కున్నారని శశాంక్ సింగ్, ఆయన తండ్రి, రిటైర్డ్ స్పెషల్ డీజీపీ శైలేష్ సింగ్‌పై రతిబాద్ పోలీసులు కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. ఈ ఆరోపణలను శశాంక్ పూర్తిగా ఖండించాడు. “నిజానిజాలు తెలుసుకోకుండా వేలమంది నన్ను దూషించారు. ఒక నిరుపేదను కొట్టిన వ్యక్తిగా నన్ను చిత్రీకరించారు. ఈ ఘటన నన్ను మార్చేసింది, జీవితాంతం గుర్తుంచుకునే పాఠాలు నేర్పింది” అని ఆవేదన వ్యక్తం చేశాడు.తమ వద్ద పనికి చేరిన వ్యక్తి ప్రవర్తన అనుమానాస్పదంగా ఉండేదని, ఇంట్లో తిరుగుతూ ఫొటోలు తీసి ఇతరులకు పంపేవాడని శశాంక్ తెలిపాడు. దీంతో మూడో రోజే అతడిని పనిలో నుంచి పంపించేశామని, అప్పుడు అతను ఆరోగ్యంగానే వెళ్లాడని స్పష్టం చేశాడు. “ఆ తర్వాత అతడు తీవ్రంగా గాయపడినట్లు వీడియోలో చూసి మేం షాక్ అయ్యాం. పోలీసు రికార్డుల ప్రకారం అతనిపై అప్పటికే హత్యాయత్నం, గృహ చౌర్యం, దాడి, బెదిరింపులు, ఎస్సీ/ఎస్టీ చట్టం కింద కేసులు సహా మొత్తం 9 ఎఫ్ఐఆర్‌లు నమోదై ఉన్నాయి. తన గుర్తింపును దాచుకోవడానికి మూడు వేర్వేరు పేర్లు వాడుతున్నాడు” అని శశాంక్ వెల్లడించాడు.ఒక తప్పుడు ఎఫ్ఐఆర్ నమోదు చేయడం ద్వారా తనపై ఒత్తిడి తెచ్చి, డబ్బు రాబట్టుకోవాలన్నదే అతని ప్రణాళిక అని తాను నమ్ముతున్నానని శశాంక్ పేర్కొన్నాడు. “సాధారణ బాధితులు ఎఫ్ఐఆర్ నమోదు చేయడానికే ఇబ్బంది పడుతుంటే, మా వైపు వాదన వినకుండానే ఇంత వేగంగా కేసు ఎలా నమోదు చేశారని ఆశ్చర్యపోయాను” అని అన్నాడు. ఏప్రిల్ 30న కూడా తాను ఇలాంటి పనే చేశానని వస్తున్న వార్తలను కొట్టిపారేశాడు. ఆ రోజు తాను ఐపీఎల్ మ్యాచ్ ఆడుతున్నానని, కనీస నిజ నిర్ధారణ లేకుండా వార్తలు రాసి పరువు తీస్తున్నారని విమర్శించాడు.ఈ అనుభవంతో కొన్ని కఠినమైన పాఠాలు నేర్చుకున్నానని చెబుతూ, ప్రజలకు శశాంక్ ఒక ముఖ్యమైన సూచన చేశాడు. “ఇంట్లో పనిచేసే వారిని నియమించుకునే ముందు రిజిస్టర్డ్ ఏజెన్సీల ద్వారా, పూర్తి పోలీసు వెరిఫికేషన్ తర్వాతే తీసుకోవాలి. జాలి అనేది ఇంగితజ్ఞానాన్ని భర్తీ చేయకూడదు. సత్యానికి సమయం పట్టినా, చివరికి అదే గెలుస్తుంది” అని చెప్పుకొచ్చాడు.

# భారత జట్టులో భారీ మార్పులు.. గంభీర్ నమ్మిన బంటులపై వరుసగా వేటు?





**హైదరాబాద్ పెన్ పవర్:** భారత జట్టు ఓటముల పరంపర కొనసాగుతున్న వేళ తెరవెనుక మరో పెద్ద సంక్షోభం స్టార్ట్ అయింది. ఐర్లాండ్ చేతిలో 2--0తో, ఇంగ్లాండ్ చేతిలో 4--0 తేడాతో టీ20 సిరీస్‌లను ఘోరంగా ఓడిపోవడంతో.. ఇండియా కోచింగ్ స్టాఫ్‌లో అనిశ్చితి నెలకొంది. జట్టు ప్రదర్శనపై బీసీసీఐ త్వరలోనే రివ్యూ మీటింగ్ నిర్వహించనుండగా, ఆలోపే హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్‌కు బిగ్ షాక్ తగిలింది. గంభీర్ కి ఎంతో నమ్మకంగా జట్టులోకి తీసుకున్న సపోర్ట్ స్టాఫ్?లోని ఇద్దరు తప్పుకోవాలని చూస్తున్నారు. ప్రస్తుత ఇంగ్లాండ్ టూర్ ముగిసిన వెంటనే అసిస్టెంట్ కోచ్ ర్యాన్ టెన్ డోస్కాట్, ఫాస్ట్ బౌలింగ్ కోచ్ మోర్నీ మోర్కెల్ భారత్‌ను వీడబోతున్నట్లు తెలుస్తుంది.

**భారత్‌ని వీడి ఐపీఎల్‌లోకి:**

గత 2024లో గౌతమ్ గంభీర్ భారత జట్టుకు ప్రధాన కోచ్‌గా బాధ్యతలు చేపట్టినప్పుడు, ఈ ఇద్దరు కోచ్‌లు జట్టులో జాయిన్ అయ్యారు. ఇండియన్ బౌలింగ్, బ్యాటింగ్ విభాగాలను బలోపేతం చేయడం కోసం గంభీర్ స్వయంగా వీరిద్దరిని తుది జట్టులోకి తీసుకున్నాడు. కానీ, ర్యాన్ టెన్ డోస్కాట్ టీమిండియాతో కొనసాగడానికి అంతగా ఇంట్రెస్ట్ చూపించలేదు.. ఏడాది పాటు జట్టుతో కలిసి ప్రయాణించిన తనకు ఇబ్బందిగా మారిందని ఆయన బీసీసీఐకి తెలిపినట్లు టాక్. దీనికి తోడు ఆయన ఒక ప్రముఖ ఐపీఎల్ ఫ్రాంచైజీతో కోచింగ్ పదవి కోసం చర్చలు జరుపుతున్నట్లు వార్త కథనాలు నడుస్తున్నాయి. మరోవైపు బౌలింగ్ కోచ్ మోర్నీ మోర్కెల్ కూడా వన్డే సిరీస్ ముగిసిన తర్వాత తన భవిష్యత్తుపై తుది నిర్ణయం తీసుకునే ఛాన్స్ ఉంది.

**జింబాబ్వే టూర్‌కు గంభీర్ ఔట్:**

ఇంగ్లండ్ టూర్ ముగిసిన వెంటనే ఇండియన్ టీమ్ జూలై 2026 చివరి వారంలో జింబాబ్వే పర్యటనకు వెళ్లనుంది. అక్కడ జింబాబ్వేతో 3 మ్యాచ్‌ల టీ20 సిరీస్ ఆడనుంది. జూలై 23న మొదటి టీ20, జూలై 25న రెండో మ్యాచ్, జూలై 26న మూడో మ్యాచ్ జరగనున్నాయి. కానీ, ఈ జింబాబ్వే పర్యటనకు హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ ని బీసీసీఐ తప్పించింది. అతడికి రెస్ట్ ఇవ్వాలని బోర్డు భావిస్తోంది. గంభీర్ స్థానంలో నేషనల్ క్రికెట్ అకాడమీ చీఫ్ వీవీఎస్ లక్ష్మణ్ ఈ టూర్ కి తాత్కాలిక హెడ్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టనున్నాడు.

**శ్రీలంక టూర్ కి కొత్త బౌలింగ్ కోచ్:**

ఒకవేళ మోర్నీ మోర్కెల్, ర్యాన్ టెన్ డోస్కాట్ ఇద్దరూ జట్టు నుంచి తప్పుకోవాలని ఫిక్స్ అయితే, బీసీసీఐ చాలా వేగంగా స్పందించాల్సి ఉంది. ఎందుకంటే ఆ వెంటనే శ్రీలంక పర్యటనకు టీమిండియా వెళ్లబోతుంది. ఆగస్టు 2026లో జరగబోయే ఈ శ్రీలంక టూర్ లో ఇండియా రెండు టెస్టుల సిరీస్ ఆడబోతుంది. ఆగస్టు 15వ తేదీన గాలే వేదికగా మొదటి టెస్ట్, ఆగస్టు 23 నుంచి 27 వరకు కొలంబో వేదికగా రెండో టెస్ట్ జరగనున్నాయి. మోర్కెల్ లేకపోతే, ప్రస్తుతం బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో ఫాస్ట్ బౌలింగ్ కోచ్‌గా ఉన్న టీమిండియా మాజీ పేసర్ లక్ష్మీపతి బాలాజీని శ్రీలంక టూర్‌కు తాత్కాలిక బౌలింగ్ కోచ్‌గా పంపడానికి బీసీసీఐ యోచిస్తుంది.

**ఫీల్డింగ్ కోచ్ టీ.దిలీప్‌పైనా వేటు?**

భారత్ వరుస పరాజయాలతో కేవలం అసిస్టెంట్, బౌలింగ్ కోచ్‌లు మాత్రమే కాదు, ఫీల్డింగ్ కోచ్ దిలీప్ పోస్టుపై కూడా కత్తి వేలాడుతుంది. గత కొంతకాలంగా ఇండియన్ టీమ్ ఫీల్డింగ్ ప్రమాణాలు భారీగా పడిపోవడంతో.. బోర్డు ఆయనపై కూడా అసంతృప్తితో ఉన్నట్లు తెలుస్తుంది. మొత్తం మీద గంభీర్ కోచింగ్ టీమ్‌లోని సభ్యులు తప్పుకోవడానికి రెడీ కావడం, మరికొందరిపై బీసీసీఐ వేటు వేసేందుకు సిద్ధమైంది. రాబోయే రోజుల్లో టీమిండియా సపోర్ట్ స్టాఫ్ పూర్తిగా మారిపోయే ఛాన్స్ కనిపిస్తున్నాయి.

# 230 కోట్ల ఆస్తిపరుడైనా సాధారణ జీవితం!



నాభా నటేష్ 'గోల్డెన్ అవర్' గ్లామర్ - కెరీర్, అరంగేట్రం రాబోయే చిత్రాలు



కోలీవుడ్ అత్యంత ప్రతిభావంతులైన నటులలో ధనుష్ ఒకరు. నటుడిగా, గాయకుడిగా, గీత రచయితగా, దర్శకుడిగా , నిర్మాతగా పరిశ్రమలో తనదైన ముద్ర వేసారు. కెరీర్ ఆరంభం నుండి గ్లోబల్ స్టార్ స్థాయి వరకు ఆయన ఎదిగిన విధానం ఎంతో స్ఫూర్తిదాయకం. అంతేనా 230 కోట్ల రూపాయల ఆస్తిపరుడు. విలాసవంతమైన జీవనశైలి తో పాటు అత్యంత సంపన్న నటులలో ఒకరిగానూ నిలుస్తున్నారు. ధనుష్ ఆస్తుల విషయానికి వస్తే ఆయనకు చెన్నైలోని ప్రతిష్టాత్మకమైన పోయెస్ గార్డెన్‌లో 150 కోట్ల రూపాయల విలువైన బంగ్లా ప్రధానాకర్షణగా నిలుస్తుంది. అత్యంత భద్రత .. ఆధునిక సదుపాయాలతో కూడిన ఈ భవనం నగరంలోని అత్యంత ఖరీదైన నివాస ప్రాంతాల్లో ఒకటి. అంతే కాదు అళ్వార్‌పేట ప్రాంతంలో 18 కోట్ల రూపాయల విలువైన మరొక లగ్జరీ బంగ్లా కూడా ఉంది. రియల్ ఎస్టేట్ రంగంలో పెట్టుబడులు ఆయన ఆర్థిక భవిష్యత్తుపై ఉన్న దూరదృష్టిని తెలియజేస్తున్నాయి. వాహనాల విషయానికి వస్తే ధనుష్‌కు లగ్జరీ కార్లంటే ఎంతో ఇష్టం. సేకరణలో రోల్స్ రాయిస్ ఘోస్ట్, రోల్స్ రాయిస్ స్పెక్టర్ , బెంట్లీ కాంటినెంటల్ జిటి , ఫోర్డ్ ముస్టాంగ్ వంటి అత్యంత ఖరీదైన వేగవంతమైన వాహనాలున్నాయి. 7.5 కోట్ల రూపాయల విలువైన రోల్స్ రాయిస్ స్పెక్టర్ ఎలక్ట్రిక్ సెడాన్‌ను ఇటీవల కొనుగోలు చేసారు. ఆధునిక సాంకేతికత .. విలాసం పట్ల ఆసక్తిని చాటి చెబుతోంది. ధనుష్ ఒక్కో చిత్రానికి 20 నుంచి 35 కోట్ల రూపాయల వరకు పారితోషికం తీసుకుంటారు. బ్రాండ్ ఎండార్స్‌మెంట్ల ద్వారా కూడా భారీగా ఆర్జిస్తున్నారు. ప్రతి నెలా సుమారు 3 కోట్ల రూపాయల మేర ఆదాయాన్ని పొందుతుంటారని అంచనా. అంతర్జాతీయ చిత్రాల్లో నటించడం, సొంత నిర్మాణ సంస్థ వుండర్‌బార్ ఫిలిమ్స్ ద్వారా చిత్రాలను నిర్మించడం వంటివి ధనుష్ ఆర్థిక మూలాలను మరింత బలోపేతం చేస్తున్నాయి.అంతటి సంపద, విలాసాలు ఉన్నా? ధనుష్ వ్యక్తిగతంగా చాలా సాధారణంగా ఉంటుంది. బయటకు వెళ్లాలంటే పలానా బ్రాండ్ కారు ఉండాలని లేదు. ఆ సమయానికి ఏది అందుబాటులో ఉంటే అందులో వెళ్లిపోతారు. షూటింగ్ సమయంలో ఎలాంటి పరిస్థితులున్నా? సర్దుకుపోవడం ధనుష్ ప్రత్యేకతగా చెబుతున్నారు. అలాగే పనిపై చూపే నిబద్ధత ..క్రమశిక్షణే ధనుష్ ని ఈ స్థాయికి చేర్చాయి. దశాబ్దాలుగా సినీ పరిశ్రమలో కొనసాగుతున్నా? ఎప్పటికప్పుడు కొత్త విషయాలను నేర్చుకుంటారు. ప్రేక్షకుల అభిరుచులకు అనుగుణంగా తనను తాను మలచుకోవడం ధనుష్ ప్రత్యేకత. ఆస్తులు ఎంతటివైనా? తన నటనతో ప్రపంచవ్యాప్తంగా అభిమానుల మనసుల్లో ఆయన సంపాదించుకున్న గుర్తింపు అన్నిటికంటే మిన్న. ఆర్థికంగా ఎంత ఎదిగినా? కళాత్మక విలువలను వదులుకోకుండా, నటుడిగా , దర్శకుడిగా కొత్త శిఖరాలను అధిరోహించడం ధనుష్ గొప్పతనం.



స్టైలిష్ ఫోటోషూట్ లుక్‌లో ఐశ్వర్య రాజేష్ ఆకర్షణీయమైన రూపం

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, ONGOLE MANDAL, prakasam district, Andhrapradesh-523001. and published at Nagendla venkateswarlu, Door no:7-1-107, station road, Narasaraopet, Palnadu District Andhrapradesh- 522601 Editor : GANTYADA APPARAO Mobile : 9059465965, RNI : APTEL/25/A2292, editorpenpower@gmail.com